Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




"అనంత"ను ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తున్నాం

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:123 Issue No.123 | ఆదివారం Sunday | సెప్టెంబరు 21, 2025 21 September 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :12 Pages 12 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

-మంత్రి నారా లోకేశ్



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపా యలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్...

మిగతా 2లో



⌘2026 జూన్ కు ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం⌘చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం⌘కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు⌘రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం

⌘వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు తాగు, సాగు నీరిస్తాం⌘కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది ⌘మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

# ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ

ప్రజాభూమిప్రతినిధి,మాచర్ల:

రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మా చర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యంరాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు.

మిగతా 2లో

# ఉల్లి రైతులకు చంద్రబాబు సర్కార్ భరోసా.. హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం

⌘కర్నూలు ఉల్లి రైతులకు శుభవార్త.. అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం⌘24,218 మంది రైతులకు లబ్ధి చేకూర్చనున్న ప్రభుత్వ నిర్ణయం⌘కిలో రూ.12 చొప్పున ఉల్లి కొనుగోలుకు సర్కార్ చర్యలు⌘జగన్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్న టీడీపీ విమర్శ⌘రాయలసీమకు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీటిని విడుదల చేశామన్న తిక్కారెడ్డి⌘రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

రాష్ట్రంలో ఉల్లి ధరల పతనంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కర్నూలు జిల్లా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. రైతుల కన్నీళ్లు తుడిచేందుకు హెక్టారుకు రూ.50, 000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.

మిగతా 2లో

# ఇతర దేశాలపై ఆధారపడటమే భారతదేశానికి అతి పెద్ద శత్రువు

హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



⌘పరాధీనతే మన నిజమైన శత్రువు ⌘ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం ⌘విదేశీ షిప్పింగ్‌పై ఏటా రూ.6 లక్షల కోట్ల భారీ వ్యయం⌘మన రక్షణ బడ్జెట్‌కు సమానమైన మొత్తం⌘కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం కుప్పకూలింది: ప్రధాని మోదీ

2లో

"భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు."

# అమ్మవారి ఆలయానికి లక్ష 116 లు విరాళం



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

విజయవాడ సమీపంలో లోని తాడేపల్లి విజయవాడ క్లబ్ రోడ్ లోని రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ కు చెందిన గొట్టుముక్కల రామారావు వారి కుటుంబం పేరున దుర్గా మల్లేశ్వర దేవస్థానం ఆలయ అధికారులకు శుక్రవారం విరాళంగా రూ.1,00,116/- లను శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు అందజేసి అన్నారు. ఆలయ అధికారులు రామారావు నాగమంజుల మల్నీడి మధుబాబు నాగప్రియ దంపతులు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించి శేషవస్త్రం అమ్మవారి చిత్రపటం ప్రసాదం అందజేశారు



# అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం

⌘దసరా ఉత్సవాలకు కనీసం 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా⌘ఆ స్థాయి లోనే అన్నింటా పకడ్బందీ ఏర్పాట్లు⌘35 సెక్టార్లలో మూడు షిఫ్ట్‌ల్లో ప్రత్యేక బృందాలు ⌘24X7 సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రం⌘సాధారణ భక్తుల సౌకర్యార్థం రూ. 500 దర్శనాలు రద్దు⌘ఏఐ టెక్నాలజీతో క్యూ లైన్లలో భక్తుల రద్దీపై నిరంతర పర్యవేక్షణ ⌘స్వీయ నియంత్రణతో సమష్టిగా ఉత్సవాలను విజయవంతం చేద్దాం⌘ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు ⌘జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే దసరా మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. కనీసం 20 లక్షల మంది భక్తులు ఈసారి ఉత్సవాలకు వచ్చే అవకాశముందని.. ఆస్థాయిలో ఏర్పాట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తెలిపారు. దసరా మహోత్సవాలు-2025పై శనివారం కనకదుర్గమ్మ ఆలయం మహామండపం ఆరో అంతస్తులో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఈవో వీకే శీనానాయక్.. ఆలయ పండితులు, అధికారులతో కలిసి మీడియా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎంతమంచి భక్తులు

మిగతా 2లో



# ఏపీ పర్యాటక,అతిథ్య రంగంలో పెట్టుబడులకి ఇదే మా ఆహ్వానం -మంత్రి కందుల దుర్గేష్

బెంగుళూరులోని సెప్టెంబర్ 18-20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (FHRAI) 55వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్

రాష్ట్ర పర్యాటక ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించిన మంత్రి దుర్గేష్

పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రండి.. భరోసా కల్పించే బాధ్యత మాది అని ఇన్వెస్టర్లకు హామీ ఇచ్చిన మంత్రి దుర్గేష్

హోటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని వెల్లడి

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని రావాలని ఆహ్వానం

అమరావతి/ బెంగళూరు ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హోటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగుళూరులోని హోటల్ కాన్రాడ్ లో సెప్టెంబర్ 18-20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (FHRAI) 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్, నోడల్ ఆఫీసర్(పెట్టుబడులు) సత్యప్రభలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు,

మిగతా 2లో



# ఐ రిపీట్.. దేశానికి బలహీనమైన ప్రధాని ఉన్నాడు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై మరోసారి విమర్శలు గుప్పించారు. మన దేశం ఒక బలహీనమైన ప్రధానిని కలిగి ఉన్నదని ఆయన విమర్శించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. 2017లో కూడా హెచ్1బీ వీసా అంశాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ప్రధాని ప్రస్తావించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. 'ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని అప్పట్లో పోస్టు పెట్టారు. తాజాగా హెచ్1బీ వీసాలకు లక్ష డాలర్ల మేర ఫీజు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనిపై కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. అంతేగాక 'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని పోస్టు పెట్టి, 2017లో అని తాను పెట్టిన పోస్టును గుర్తుచేశారు.

రాహుల్‌గాంధీతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు మనీశ్ తివారీ, పవన్ ఖేరా తదితరులు కూడా ట్రంప్ హెచ్1బీ వీసాల జారీకి లక్ష అమెరికన్ డాలర్ల ఫీజు విధించడంపై విమర్శలు గుప్పించారు. ట్రంప్ నిర్ణయంతో కోట్ల మంది భారత యువతకు నష్టం వాటిల్లనుందని చెప్పారు. అమెరికా ఒక క్రమపద్ధతిలో ఇండియాకు ఉచ్చు బిగిస్తోందని వారు విమర్శించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌తో కాల్పుల విమరణకు ఒప్పించామని ట్రంప్ పదేపదే చెప్పడం, భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలను విధించడం.. ఇప్పుడు వీసాలపై రుసుములు విధించడం లాంటివన్నీ అమెరికా ప్లాన్డ్‌గా చేస్తోందని, దీనిపై భారత్ చడీచప్పుడు లేకుండా ఉంటోందని మండిపడ్డారు.

# పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబే :అంబటి రాంబాబు



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. నదుల అనుసంధానంపై కూడా అసత్యాలే మాట్లాడా రంటూ దుయ్యబట్టారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు స్థాపనలు చేయడం తర్వాత మరిచిపోవడం చంద్రబాబుకు అలవాటు అంటూ చురకలు అంటించారు. ''పోలవరాన్ని సర్వనాశనం చేసిం ది చంద్రబాబే. తన పచ్చి అబద్ధాల కోసం చనిపోయిన వాజపేయిని కూడా వాడుకున్నారు. చంద్ర బాబు శిలా ఫలకాలు వేసిన చోట దివంగత మహానేత వైయస్ఆర్ మొక్కలు కూడా నాటారు. చంద్ర బాబు జీవితంలో శంకుస్థాపన చేసి పూర్తి చేసింది కేవలం పట్టిసీమ మాత్రమే. పోలవరానికి శంకు స్థాపన చేసింది వైయస్ఆర్. కానీ తానే చేసినట్టు నిస్సిగ్గుగా చంద్రబాబు అబద్ధాలు చెప్తున్నారు. నిజం గా పోలవరం మీద ప్రేమ ఉంటే ప్రాజెక్టు సందర్శనకు ఎందుకు వెళ్లటం లేదు?'' అంటూ అంబటి ప్రశ్నించారు.

# ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనం



తెలంగాణ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సీఎంరేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఆదివారం నుంచి ప్రారంభమవుతున్న బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను రేవంత్‌రెడ్డి ప్రార్థించారు.

# సంపాదకీయం

## H-1B వీసాపై కఠిన పరిమితులు.. భారతీయులపై ప్రభావమెంత?





అమెరికా ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ప్రకటన.. H-1B వీసా కార్యక్రమంపై ఒక పెద్ద ప్రభావాన్ని చూపనుంది. ఇది ముఖ్యంగా విదేశీ టాలెంట్ అమెరికాలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి తీసుకున్న ఒక కఠినమైన చర్యగా కనిపిస్తోంది. ఈ ప్రొక్లమేషన్ ప్రధాన లక్ష్యం, అమెరికా ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటం అని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, దీని వల్ల అనేక సానుకూల మరియు ప్రతికూల పరిణామాలు ఉన్నాయి.అమెరికా ప్రభుత్వం ప్రకారం.. తక్కువ వేతనాలతో విదేశీ వర్కర్లను తీసుకురావడం వల్ల స్థానిక అమెరికన్ ఉద్యోగులు ము ఖ్యంగా ఐటీ రంగంలో ఉద్యోగాలు కోల్పోతు న్నారు. దీనివల్ల వేతనాలు పడిపోతున్నాయి.. కొత్తగా చదువుకున్న అమెరికన్ గ్రాడ్యుయేట్స్ కు అవకాశాలు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంకా కొన్ని సంస్థలు వీసా మోసాలు, మనీ లాండరింగ్ వంటి అక్రమాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా ఈ ప్రొక్లమేషన్‌కు బలం చేకూ ర్చాయి. ఈ ప్రొక్లమేషన్ లో ముఖ్యమైన అంశం.. 2025 సెప్టెంబర్ 21 నుండి ఒక సంవత్సరం పాటు అమెరికా వెలుపల నుండి H-1B వీసాతో ప్రవేశించాలంటే $100,000 అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ భారీ ఫీజు, చిన్న - మధ్య స్థాయి కంపెనీలు, యూనివర్సిటీలు, హాస్పిటల్స్ వంటి సంస్థలకు చాలా కష్టమైనది.

దీనివల్ల కొత్తగా H-1B వీసా ద్వారా అమెరికాలోకి వచ్చే టాలెంట్ ప్రవాహం దాదాపు ఆగిపోతుంది.ఈ కొత్త నిబంధన వల్ల కేవలం పెద్ద టెక్ కంపెనీలు (గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ లాంటివి) మాత్రమే ఈ అధిక ఫీజును భరించగలవు. ఇది అత్యంత నైపుణ్యం కలిగిన, అత్యధిక వేతనం పొందే నిపుణులకు మాత్రమే అవకాశాలను కల్పిస్తుంది. మరోవైపు ఈ నిర్ణయం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులు, చైనీయులు, ఎందుకంటే H-1B వీసా ప్రధాన లబ్ధిదారులు ఈ రెండు దేశాల వారే. చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లు, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు వంటివి టాలెంట్ కొరతను ఎదుర్కొంటాయి.భారతీయ ఐటీ కంపెనీలు (ముఖ్యంగా ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో) అమెరికా మార్కెట్‌పై బాగా ఆధారపడి ఉంటాయి. ఈ ప్రొక్లమేషన్ వల్ల వాటికి ప్రత్యక్షంగా నష్టం జరుగుతుంది. ఒక్కో ఉద్యోగికి $100,000 అదనపు ఖర్చు పెట్టడం వల్ల ఆర్థిక భారం పెరుగుతుంది, ముఖ్యంగా ప్రాజెక్టులకు వందల మంది అవసరమైనప్పుడు ఇది కోట్లలో ఉంటుంది. ఫలితంగా అమెరికాలో ప్రాజెక్టులు నెగ్గడం కష్టమవుతుంది. దీనివల్ల కంపెనీలు ఎక్కువగా ఇండియా నుండే రిమోట్‌గా పని చేసే 'ఆఫ్‌షోర్ డెలివరీ మోడల్' వైపు మళ్లే అవకాశం ఉంది. అయితే దీనివల్ల భారతీయ ఇంజనీర్లకు అమెరికాలో ఆన్ సైట్ అనుభవం, గ్లోబల్ ఎక్స్‌పోజర్ పొందే అవకాశాలు తగ్గుతాయి.ఈ పరిమితుల వల్ల భారతీయ నిపుణులు H-1B మార్గానికి బదులుగా ఇతర దేశాలైన కెనడా, యూరప్, ఆస్ట్రేలియా వైపు వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే కెనడా వంటి దేశాలు టెక్ నిపుణులను ఆకర్షించడానికి ప్రత్యేక వీసా కార్యక్రమాలను ప్రవేశపెట్టాయి. అయితే ఈ సంక్షోభం భారతీయ ఐటీ రంగానికి ఒక కొత్త అవకాశాన్ని కూడా కల్పించవచ్చు. అమెరికాలో ఖర్చులు పెరగడం వల్ల, కంపెనీలు ఎక్కువ ప్రాజెక్టులను భారత్‌లోనే అమలు చేసే అవకాశం ఉంది. ఇది భారతదేశంలోనే 'రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్'కు దారితీయవచ్చు. భారతీయ ఐటీ కంపెనీలు ఇకపై కేవలం తక్కువ ఖర్చుతో ప్రాజెక్టులు అందించే మోడల్‌కు బదులుగా.. ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి హై-ఎండ్ సర్వీసులపై దృష్టి పెట్టి ఇన్నోవేషన్ వైపు అడుగులు వేయాల్సి ఉంటుంది. ఈ ప్రకటన ఉద్దేశం అమెరికన్ ఉద్యోగులను రక్షించడమే అయినప్పటికీ, ఇది ఒక రకంగా విదేశీ టాలెంట్‌పై కఠినమైన నిషేధం లాంటిది. ఇది షార్ట్ టర్మ్‌లో భారతీయ ఐటీ రంగానికి నష్టం కలిగించినప్పటికీ, దీర్ఘకాలంలో భారత కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను మార్చుకొని, ఇన్నోవేషన్‌పై దృష్టి పెడితే భారతదేశం గ్లోబల్ ఐటీ హబ్‌గా మరింత బలపడే అవకాశం ఉంది.

## ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ

మొదటిపేజీ తరువాయి

చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి ..విద్రోహ శక్తులుగా మారకూడదు". అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. చెత్తనే కాదు...చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొల గించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొస్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చంద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హతమార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు. వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదిపల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న వంశధారను, గోదావరి, కృష్ణా, రాయలసీమలో పెన్నా నదిని అనుసంధానిస్తాం. ఇప్పటికే గోదావరి కృష్ణా నదిని అనుసంధానించాం. త్వరలోనే గోదావరి వంశధారను అనుసంధానం చేసి పెన్నాను కూడా కలుపుతాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటాను." అని సీఎం అన్నారు. ప్రభుత్వం తరపున కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలుమాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.



మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. స్వచ్ఛాంధ్ర- పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలిస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తున్నామని తొలివిడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3173 కోట్లు జమ చేశామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఏడాదిన్నరలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని..9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందించబోతున్నామని తెలిపారు. ప్రజలందరికీ లబ్ది కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు వచ్చాయని సీఎం అన్నారు. 99 రకాల వస్తువులు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయని తద్వారా ధరలు తగ్గుతాయని ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ధరలు దిగివస్తాయని వెల్లడించారు. అనంతరం పీ 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు.

## అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

వచ్చినా ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఈసారి ఏర్పాట్లు చేశామని.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకుంటూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వినూత్న విధానాలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి దర్శనం మధురానుభూతిని కలిగించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 500 టికెట్‌ను రద్దు చేశామని.. అదేవిధంగా రద్దీ ఎక్కువగా లేని ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య వీఐపీ దర్శనాలు ఉంటాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. వినాయక గుడి నుంచి.. టోల్ గేట్ ద్వారా కొండపైకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లతోపాటు ఇతర క్యూలైన్లలో ప్రతి 100 మీటర్లకు క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ బ్యాక్ తెలిపేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి 50 మీటర్లకు ఒక అత్యవసర ద్వారాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. 90 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదయ్యేలా క్యూలైన్లలో వేచిఉండే సమయాన్ని బాగా తగ్గించేందుకు కృషిచేస్తున్నామన్నారు. మోడల్ గెస్ట్‌హౌస్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి 500 సీసీటీవీలను అనుసంధానించినట్లు కలెక్టర్ తెలిపారు. కృత్రిమ మేధతో క్యూలైన్ల పర్యవేక్షణ:కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిం చనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మూలానక్షత్రం రోజున గౌరవ ముఖ్యమంత్రి అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. మొత్తం ప్రాంతాన్ని 35 సెక్టార్లుగా విభజించి.. ఒక్కో సెక్టారుకు రెవెన్యూ, వీఎంసీ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలను నియమించామని వివరించారు. 100 మీ. - 500 మీ. పరిధిలోని సెక్టార్‌లో ఏ సమస్య ఎదురైనా ఈ బృందాలు తక్షణం స్పందించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాయని.. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందిస్తాయని వివరించారు. అందరం సమష్టిగా పనిచేసి దసరా మహోత్సవాలను విజయ వంతం చేద్దామని.. ఈ ప్రక్రియలో మీడియా భాగస్వా మ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. గౌరవ ముఖ్య మంత్రి, గౌరవ మంత్రుల బృందం సూచనలను పరగణ నలోకి తీసుకొని ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేద్దాం..దసరా మహోత్స వాల మహా యజ్ఞంలో భాగమవుతున్న ప్రతిఒక్కరూ స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేయాల్సిన అవసర ముందని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు, రవాణా, శాంతిభద్రతల పరిరక్షణ.. ఇలా ప్రతి అంశం లోనూ కొండపైన, కొండ కింద ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం.. చాలా ముఖ్యమైన పారిశుద్ధ్యం, మినరల్ వాటర్ పంపిణీ, మరుగుదొడ్లు వంటి వాటికి సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. 40 పాయింట్లలో 25 లక్షల వాటర్ బాటి ళ్లను సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. మూడు షిఫ్టుల్లో 1,600 మంది సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. 405 మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ధ్యానచంద్ర వెల్లడించా రు.ఆలయ ఈవో వీకే శీనా నాయక్.. లడ్డూ ప్రసాదాల తయారీ, విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాదం అందిం చేందుకు చేసిన ఏర్పాట్లు తదితరాలను వివరించారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీటితో పాటు పాలు, మజ్జిగ, బిస్కట్ ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు.

## ఇతర దేశాలపై ఆధారపడటమే భారతదేశానికి అతి పెద్ద శత్రువు

న్యూఢిల్లీ:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశానికి ప్రధాన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని అన్నారు. భారతదేశం దేశం చిప్(సెమీకండక్టర్)ల నుంచి నౌకల వరకు ప్రతిదీ తయారు చేయాలని ఆకాంక్షిం చారు. ప్రధాని మోదీ శనివారం రోజున గుజరాత్‌లో పర్యటించారు. భావ్‌నగర్‌లోని గాంధీ మైదానంలో జరిగిన ''సముద్ర సే సమృద్ధి'' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మొత్తం రూ. 34,200 కోట్ల వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ వేదికగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... ఆత్మనిర్భరతపై మోదీ బలమైన వాదనను వినిపిం చారు. ''నిజంగా చెప్పాలంటే, భారతదేశానికి ప్రపంచంలో పెద్ద శత్రువు ఎవరూ లేరు. భారతదేశానికి ఏకైక శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమే. ఇతరులపై ఆధారపడటాన్ని మనం ఓడించాలి. మనం ఇతరులపై ఎంత ఎక్కువగా ఆధారపడతామో... మన వైఫల్య రేటు కూడా అంత ఎక్కువగా ఉంటుందని మనం అర్థం చేసుకోవాలి'' అని ప్రధాని మోదీ అన్నారు.భారతదేశంలో చిప్(సెమీకండక్టర్)ల నుంచి నౌకల వరకు ప్రతిదీ తయారు చేయాలని అన్నారు. శాంతి, స్థిరత్వం, సంపద కోసం... ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం స్వావలంబనగా మారాలని పిలుపునిచ్చారు. భారతదేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు ఒకే ఒక ఔషధం ఉందని... అది ఆత్మనిర్భరత (స్వావలంబన) అని మోదీ పేర్కొన్నారు.అదే సమయంలో ఇతర దేశాలపై ఆధారపడటం వల్ల కలుగుతున్న ఆర్థిక భారం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. భారతదేశం తన వస్తువులను ప్రపంచవ్యాప్తంగా రవాణా చేయడానికి ప్రతి ఏడాది విదేశీ సంస్థలకు రూ. 6 లక్షల కోట్లు చెల్లిస్తుందని మోదీ అన్నారు. ఈ మొత్తం దాదాపు భారతదేశ రక్షణ బడ్జెట్‌కు సమానం అని పేర్కొన్నారు.సుమారు 50 సంవత్సరాల క్రితం... దేశ వాణిజ్యంలో 40 శాతం భారతదేశంలో తయారు చేసిన నౌకల ద్వారా జరిగేదని, కానీ ఇప్పుడు అది కేవలం 5 శాతానికి తగ్గిందని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు గత కాంగ్రెస్ పాలనే కారణమని విమర్శించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. లైసెన్స్ రాజ్ వంటి ఆంక్షలు విధించడం ద్వారా భారతీయుల స్వాభావిక ప్రతిభను కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని మండిపడ్డారు. అయితే తమ ప్రభుత్వం పెద్ద నౌకలను మౌలిక సదుపాయాలుగా గుర్తించడం ద్వారా భారతదేశ సముద్ర రంగాన్ని బలోపేతం చేయడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ తెలిపారు.

## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

మొదటిపేజీ తరువాయి

చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టా రు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

## ఉల్లి రైతులకు చంద్రబాబు సర్కార్ భరోసా..

మొదటిపేజీ తరువాయి

శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిందని కొనియాడారు.ఖరీఫ్ సీజన్‌లో కర్నూలు జిల్లా వ్యాప్తంగా 45,278 ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన 24,218 మంది రైతులకు ఈ సాయం ద్వారా లబ్ధి చేకూరుతుందని తిక్కారెడ్డి వివరించారు. అంతేకాకుండా, ఉల్లి ధర కిలోకు రూ.12 కంటే తగ్గకుండా చూసేందుకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తోందని, తద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతు పక్షపాతిగా నిలుస్తోందని అన్నారు.గత జగన్ ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని తిక్కారెడ్డి ఆరోపించారు. "జగన్ రెడ్డి హయాంలో ఉల్లి ధరలు కిలోకు రెండు, నాలుగు రూపాయలకు పడిపోయి రైతులు రోడ్డున పడ్డారు. క్వింటా ధర రూ.517కు పడిపోవడంతో కూలీ ఖర్చులు కూడా రాని దయనీయ పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఎన్నికల ముందు రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, రైతులను మోసం చేశారు" అని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016, 2018 సంవత్సరాల్లో మార్కెట్ జోక్యం చేసుకుని లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఉల్లి రైతుల్నే కాకుండా, అన్ని రకాల రైతులను ఆదుకుంటోందని తిక్కారెడ్డి తెలిపారు.

ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం హామీలో భాగంగా ఇప్పటికే తొలి విడతగా రూ.7,000 జమ చేసిందని, మామిడి, పొగాకు, కోకో, కాఫీ రైతులకు సైతం అండగా నిలుస్తోందని చెప్పారు. రాయలసీమ రైతుల ప్రయోజనాల కోసం హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ద్వారా కేవలం 100 రోజుల్లో 1,800 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి చంద్రబాబు చారిత్రక ఘనత సాధించారని ప్రశంసించారు. టమాటా రైతుల కోసం పత్తికొండలో త్వరలోనే టమాటా జ్యూస్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## మళ్ళీ పెరిగిన కొబ్బరి ధర: రైతులకు కాసుల పంట

### 1000కి హోల్ సేల్ ధర రూ.29000/-రిటైల్ ధర రూ. 40/- పైభడే

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :



కొబ్బరికాయలు ధర ఆల్ టైం రికార్డు చేరుకుంది. తూర్పుగోదావరి జిల్లా లో పాత కొబ్బరికాయ వెయ్యికి రూ 29 వేలు పలుకుతుండగా, పాతకాయ రూ.28000 కొంటున్నారని తెలిసింది. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో 1000కి రూ 28000, రైతులు వద్ద రూ.27, 000 చొప్పున మార్కెట్ జరుగుతోందని తెలిసింది..రిటైల్ మార్కెట్ లో ఒక్కో కొబ్బరి కాయ ధర రూ 30/-నుండి 40రూపాయిలు, 28సైజు పాతది ఒలిచినది, ధర రూ. 42/-పలుకు తోంది.కొత్త ది రూ 40/-పలుకు తోంది.చెట్టు పై నుంచి దింపు తీసిన కార్మికునికి ఒక్కో కాయికి రూ. రెండు రూపాయలుతీసుకుంటున్నారు.

**పూజలకూ కష్టాలే ::**కొబ్బరి కాయల ధరలు పెరిగి పోవడం తో పూజలకు కష్టాలొచ్చి పడ్డాయి. భక్తులు దేవునికి కొబ్బరి కాయ సమర్పించు కుందాం అనుకుంటే ఏకం గా ఒక్కో కాయ రూ. 30/-నుండి రూ. 40/-చెబుతున్నారు. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ధర పెరగటానికి కారణాలు ఇవే :**ఒకవైపు తమిళనాడులో దిగుబడి తగ్గిపోవడం, మరోవైపు ఏపీలో దిగుబడి కూడా అంత అంత మాత్రమే కావడంతో మరియు దసరా పండుగ, సీజన్ కావడంతో ధర పెరుగుదలకు కారణ మని వ్యాపారులు చెబుతున్నారు. అయితే రాబోయే కాలంలో తగ్గే అవకాశం కూడా లేకపోలేదని ఆయన చెప్పారు. కాగా అత్యధిక ధర పలకడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎగుమతులు జోరుగా సాగుతున్నాయి.

## అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



టీ నర్సాపురం ప్రజా భూమి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని టి.నరసాపురం మండలంలోని ప్రతి గ్రామంలో అమలు చేసి ఆయా గ్రామాలలో ఉన్న నిరక్షరాస్యులైన మహిళలను మరియు ఉపాధి హామీ పథకం లోని పురుషులను అక్షరాస్యులుగా మార్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి సి హెచ్ ప్రభాకర్ తెలిపారు. ఈ అక్షరాంధ్ర కార్యక్రమంలో క్రియాత్మక విద్య, ఆర్థిక విద్య మరియు డిజిటల్ విద్యలను ప్రతి ఒక్కరు నేర్చుకుని నేటి తరంతో పోటీ పడాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్ విజయకుమార్ తెలిపారు. మండలంలో 2400 మంది డ్వాక్రా మహిళలకు, 1000 ఉపాధి హామీ పథకంలోని పురుషులను అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టారని తెలిపారు.ఈ సందర్భంగా టి.నరసాపురంలో స్థానికంగా ఉన్న మూడు అక్షరాల కేంద్రాలను సందర్శించి అభ్యాసకులకు విలువైన సూచనలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాలంటరీ టీచర్స్ మరియు వెలుగు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## టి. నరసాపురం మండల వ్యవసాయ కార్మికుల సంఘం ఏర్పాటు

టీ నర్సాపురం ప్రజాభూమి





ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం టీ నర్సాపురం మండల కార్యదర్శి అధ్యక్షులుగా బొద్దుల గంగాభవాని మండల కార్య దర్శిగా బొడ్డపాటి రాజు మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకొందని సంఘం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు గుడెల్లి వెంకటరావు పత్రిక తెలిపారు ఈ సందర్భంగా పత్రిక ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిధిలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని రోడ్లు డ్రైనేజీలు ఇళ్ల స్థలాలు పట్టాలంటే సమస్యలు నేటికీ కొనసాగుతున్నాయని ఉపాధి హామీ పని ప్రాంతాల్లో సమస్యల పైన వ్యవసాయ కార్మిక సంఘం నికరంగా పనిచేసేందుకు నూతన కమిటీ ముందుకు నడవాలని ఈ సందర్భంగా కోరారు గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ కార్యచరణ రూపొందించుకుంటుందని ప్రజా సమస్యలపై ఎన్నికైన నూతన నూతన కమిటీ పనిచేస్తుందని తెలిపారు జరిగిన మహాసభలో ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శిగా కలపాల గాంధీ కొం జం చెల్లమ్మ కమిటీ సభ్యులుగా కాకి సిరమయ్య పొట్ట ముత్యాలరావు కుంజా పద్మ తదితరులు ఎన్నికయ్యారు

## తోలుబొమ్మలాట కళాకారుడు దలవాయి చలపతిని అభినందించినజిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మండల పరిధిలోని నిమ్మల కుంటలో గల జాతీయ అవార్డు గ్రహీత ధలవాయి చలపతిని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా వారు తొలుత నిమ్మలకుంటలోని ఎండోమెంట్ పొలమును వారు పరిశీలించారు. వర్షపు నీరును నిల్వ చేస్తూ 12 సంవత్సరాలుగా 20 ఎకరాలలో చింత చెట్లు పెంపుదల పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దలవాయి చలపతి స్వగృహానికి స్వయంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఆర్డీవో మహేష్ వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా దళవాయి చలపతి తోలుబొమ్మలాట కళాకారుడిగా చేసిన సేవలను వారు స్వయంగా తెలుసుకొని, అభినందించారు. అంతేకాకుండా తోలుబొమ్మలాటకు కావలసిన అనేక చిత్రాలను వారు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఇటువంటి ప్రతిభా కలిగిన దలవాయి చలపతి ధర్మవరం మండలంలో ఉండడం నిజంగా శుభ సూచకమన్నారు. రాష్ట్ర,జిల్లా, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను పొంది జిల్లాకు మంచి గుర్తింపు తేవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం తోలుబొమ్మలాట గూర్చి కొన్ని విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీ ఉపాధిని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు సిఎస్డిటి ఈశ్వరయ్య పాల్గొన్నారు

## ప్రజలందరూ పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండాలి

### పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ప్రజలందరూ పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండాలని,ఈ సంవత్సరంలో కోటి మొక్కలను నాటడమే లక్ష్యము అని పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా హిందూపూర్ రోడ్డు, ఎర్రగుంట బ్రిడ్జ్ అవతల గల రోడ్డు సమీపంలో స్వయంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం ఆర్డీఓ మహేష్,ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ధర్మవరం మున్సిపాలిటీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకేంతో సంతోషంగా ఉందని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జిల్లాను ముందడుగు లో ఉండే విధంగా ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు.ప్రతి వ్యక్తి పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండటంతో పాటు మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని తెలిపారు.అప్పుడే ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉండడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ఇండ్లు,ప్రభుత్వ కార్యాలయాలు, అనుకూలమైన ప్రాంతాలలో కూడా మొక్కలను నాటుతూ సంరక్షించుకునే బాధ్యత కూడా స్వీకరించాలని తెలిపారు.ఇప్పటికే 15 లక్షల మొక్కలు ఫారెస్ట్ కేంద్రంలో ఉన్నాయని,వీటిని తగినచోట నాటాలని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం చెట్లను నరకడం కూడా చట్టరీత్యా నేరమని,అలాంటి వారి పైన కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, టిపిఆర్ఓ విజయభాస్కర్, టిపిఓ అలివేలమ్మ, మున్సిపల్ డీఈ వీరేష్,అటవీ శాఖ అధికారులు మల్లికార్జున, ఆక్కులప్ప, పుల్లప్ప,గిరీష్, సచివాలయ ఉద్యోగులు,సి ఎస్ డి టి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



భారత విద్యార్థి ఫెడరేషన్,జన విజ్ఞాన వేదిక,ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రముఖ కవి అభ్యుదయవాది ప్రముఖ సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు 163 జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు విశ్రాంతి లెక్చరర్ కృష్ణయ్య కళాశాల ప్రిన్సిపల్ హర్ష వర్ధన్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున విచ్చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యంలో మహత్తర కవి, నాటకకర్త, తత్త్వవేత్త,తెలుగు ఆధునిక కవిత్వానికి, నాటకరంగానికి కొత్త దిశ చూపిన మహనీయుడు అని తెలిపారు. ఆయన సాహిత్యం జాతి,సమాజ సేవ, సత్యం,న్యాయం, మానవత్వం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది అని తెలిపారు.స్త్రీ స్వేచ్ఛ,విద్య, మానవ సమానత్వం,జాతి గౌరవం వంటి విలువలను ముందుకు తేవడం జరిగిందన్నారు.సాహిత్యాన్ని సమాజోద్ధరణకు ఆయుధంగా ఉపయోగించడం అలాంటి గొప్ప కవిని మనందరం కూడా స్మరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో రమేష్,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమన్,శ్రీనాథ్, బాలాజీ,అఖిల్, ఇమాన్యుయల్ కళాశాల సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వీఆర్ఏ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ప్రభుత్వం విఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా వి ఆర్ ఏ లు వారి సమస్యల పైన నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది అని,శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మూడవ రోజు వారి దీక్షకు మద్దతుగా ఏఐటియుసి, కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది అని తెలిపారు. వీఆర్ఏలు తమ సమస్యల సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులపాటు చేపడుతున్న నిరాహార దీక్ష కార్యక్రమంలో వీఆర్ఏలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 22వ తేదీ వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో వారు పెద్ద ఎత్తున కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి కూడా సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కూడా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవి కుమార్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, ఆదినారాయణ,బత్తలపల్లి మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సన్న పెద్దన్న, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ -1100 సేవలను వినియోగించుకోండి

### 22న కలెక్టరేట్ లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహణ- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



మీ కోసం కాల్ సెంటర్-1100 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ఎంఈఈకేవోఎస్ఏఎం.ఏపీ.జీవోవీ.ఐఎన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**రేపు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

ఈనెల 22వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు.

## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ,ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్,ఇంచార్జ్ తహశీల్దార్ ఈశ్వరయ్య , గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ జాయింట్ సెక్రెటరీ గా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు.

ప్రజాభూమి మార్కాపురం




దేశంలోనేప్రఖ్యాతిగాంచిన బల్క్ డ్ గ్మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్. ఆఫ్ ఇండియా(బిడిఎమ్ఏఐ) నేషనల్ జాయింట్ సెక్రెటరీ గా ఎస్ ఆర్సిలాబొరేటరీస్ ఎకె్నీజింగ్ డైరెక్టర్గావ్యవహరిస్తున్న డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అసోసియేషన్ 34 వ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్ లోని గ్రాండ్ కాకతీయ హొటల్ జరిగింది. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బిడిఎమ్ఏఐ ప్రతినిధులు హాజరు కావడం విశేషం. మన దేశానికి చెందిన బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కు అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు వున్న విషయం అందరికీ తెలిసిందే. ఈయన సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు సామాజిక ప్రజా ఉద్యమాలను నిర్వహించిప్రజలఆదరాభిమానాలు చూరగొన్నారు. బల్క్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి గారికి పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు వున్న బల్క్ అసోసియేషన్ కు జాయింట్ సెక్రెటరీ గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఫార్మా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు, తద్వారా దేశం మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.అలాగే ఫార్మా రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బల్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు, కేంద్ర మంత్రి, ప్రధాని గారిని కూడా స్వయంగా కలసి వివరించడం జరుగుతుందని బల్క్ డ్రగ్మాన్యుఫ్యాక్చర్స్అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్చేసిన పోలీసులు

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని ఓ లాడ్జిలో శనివారం పేకాట ఆడుతున్న ఐదు మందిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.20,050 నగదును స్వాధీనం చేసుకున్నామని సీఐ సుబ్బారావు వెల్లడించారు. పేకాట ఆడుతున్న వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేశామన్నారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని ఎక్కడన్నా పేకాట ఆడుతుంటే 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చని సీఐ తెలిపారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి భారతి..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంల జిల్లా జడ్జి భారతి, జిల్లా జైళ్ళ పర్యవేక్షణ అధికారి షరీఫ్ తో కలిసి పట్టణంలోని సబ్ జైలును ఆమె తనిఖీ చేశారు. అనంతరం కోర్టు ఆవరణలో నిర్మాణంలో ఉన్న కోర్టు భవనాలను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా కోర్టు జడ్జి శుభవాని,సబ్ కోర్టు జడ్జి దేవేందర్ రెడ్డి,సివిల్ కోర్టు జడ్జి కిషోర్, కోర్టు సిబ్బంది, జైల శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరుల రెండో రోజు పెన్ డౌన్

ప్రజాభూమి మార్కాపురం




రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దస్తావేజు లేఖరుల సంఘం రెండవ రోజు పెన్ డౌన్ కార్యక్రమం శనివారం సబ్ రిజిస్టార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ కార్యదర్శి పిన్నిక శివ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి వలన దస్తావేజుతయారీజటిలమవుతుందన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రాంతాల వారు ఆస్తులు కొనాలన్న, అమ్మాలన్న ఆధార్ ఓటిపి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్ వేర్ లోని లోపాల వలన దస్తావేజు తయారీలో జాప్యం జరుగుతుందని తద్వారా ప్రజలు, దస్తావేజు లేఖరులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఓటిపి విధానాన్ని పూర్తిగా రద్దుచేసి గాని లేదా ఇతర పద్ధతుల వల్ల గాని సవరించి ప్రజలకు దస్తావేజు లేఖర్లకు ఇబ్బందులు లేకుండా చేయాలని సంబంధిత అధికారులను కోరారు.కొన్ని సంవత్సరాల క్రితం జిపి ఇచ్చిన ప్రిన్సిపల్ కు ఓటిపి వెళ్లడం వలన కక్షి దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని పెన్ డౌన్ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## చలో మెడికల్కళాశాలకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

ప్రజాభూమి మార్కాపురం



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పి పి పి విధానంతో వైసిపి ప్రభుత్వ హయాంలో మంజూరు అయి నిర్మాణం లో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు,అభిమానులకు కృతజ్ఞతలని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా నలుమూలల నుండి హాజరైన ప్రతి కార్యకర్తకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు , జంకి వెంకట్ రెడ్డి , బూచేపల్లి వెంకాయమ్మ , మండుటెండలను సైతం లెక్కచేయకుండా తమ వయసును కూడా మరిచి ఈ నిరసన లో పాల్గొనడం ప్రజల పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం , 21 సెప్టెంబర్, 2025

# కూలడానికి సిద్ధంగా ఉన్న ములగలం పల్లి పశువుల ఆసుపత్రి!

### బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాలు చేస్తున్న సిబ్బంది!
### కూటమి ప్రభుత్వంలో కడతారన్న రైతంగపు ఆశ!

ప్రజాభూమి, జీలుగుమిల్లి

దేశ అభివృద్ధి సాధించాలంటే పాడిపంటలు పుష్కలంగా ఉండాలి అందుకు అనుగుణంగా సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించాలి. అప్పుడు ఆ రాష్ట్రాలు ఆ గ్రామాలు ఆ పంచాయతీలు దినదిన అభివృద్ధి చెంది ఆర్థిక లోటును తీరుస్తాయి. గ్రామంలో నలుగురికి ఉపాధి పనులు కలుగుతాయి. నేడు అవి పోయి నిరాశ జనకంగా మారే పరిస్థితి నెలకొంది. పాడి పంటల పదమే కనుమరుగే పరిస్థితి ఏర్పడింది. కార్పొరేట్ వ్యవసాయాలు, ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలతో వరి పండించే నాధుడే కరువయ్యాడు. పంట లేనిదే పాడి లేని పరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా ఏముందిరా గర్వకారణం నిర్వీర్యం అయ్యే వ్యవస్థలు, నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు, సరి అయిన విధానం లేకపోవడంతో పాడి పంటల పదమే లేకుండా పోయింది. ఎప్పుడో ఒకప్పుడు సినీ కవులు వీరి వీరి గ వాడే పదం నేడు పలకరించే పరిస్థితి లేకుండా పోయింది. వివరాల్లోకెళ్తే జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి పంచాయతీలో గల పశువుల ఆసుపత్రి పడిపోయే పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది బిక్కు బిక్కు మంటూ ఉద్యోగాలు నెట్టుకొస్తున్నారు. ఏ క్షణంలో ఏ మట్టి పెట్ట పడుతుందో, ఏ కిటికీ రాళ్లపడుతుంది, ఏ



గోడలు కూలిపోతున్నాయి, ఏ ఫైలు ఎక్కడ పెట్టాలో తెలీక అయోమయ పరిస్థితి నెలకొందిని వాపోతున్నారు. ములకలపల్లి పశువుల ఆసుపత్రి పరిధిలో రౌతు గూడెం, ములగలంపల్లి, దిబ్బగూడెం, గంగన్నగూడెం, పాములు వారి గూడెం, కమ్మ గూడెం, స్వర్ణ వారి గూడెం పంచాయతీ పరిధిలో ఉంది. వేలాది పశువులు, కోళ్లు, మేకలు, ఉన్నాయి. పంచాయతీ పరిధిలో వెటర్నరీ అసిస్టెంట్ తో పాటు డాక్టర్ ఒక నిర్మించబడి ఉన్నారు. 1970లో నిర్మించిన ఈ ఆసుపత్రి 50 వసంతాలు పూర్తిచేసుకుని 55 వ సంవత్సరంలో కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. స్లాబ్ మొత్తం నీరు కారణం, గోడలన్నీ పగిలిపోయి ఉండటం, వర్షం కురుస్తుందంటే నీరు బయటకు పోకపోవడం, చెట్లు చామతో ప్రహరీ గోడ పూర్తిగా కూలిపోయింది. నిత్యు%శీ% పదుల సంఖ్యలో రైతులు వస్తున్నప్పటికీ సౌకర్య లేమితో అల్లాడిపోతుందా ఆస్పత్రి. ఆసుపత్రిలో అత్య ఆధునిక పరికరాలు ఉన్నప్పటికీ సరియైన నీడ వసతి లేకపోవడంతో మూలన పడ్డ పరిస్థితి ఉంది.



ఇప్పటికైనా ఈ ఆసుపత్రిని మెరుగుపరిచి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఆసుపత్రి కూలిపోయి ప్రమాదం జరగక మునుపే ప్రభుత్వం చర్యలు చేపట్టి నివారణ ఉపాయం సాగించాలంటున్నారు. సిబ్బంది పని చేయాలన్న బిక్కు బిక్కు మంటూ, ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రిని తిరిగి పునర్నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంతపు రైతాంగం కోరుతుంది.





## కె.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో" గెస్ట్ లెక్చర్ 'కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ కు చెందిన ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె రత్నశేఖర్ సామాజిక సంస్కర్త, మహాకవి గురజాడ అప్పారావు గారి జీవిత చరిత్ర మరియు గురజాడ కవిత్వం గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులంతా కలిసి రత్న శేఖర్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి ధారావతు మల్లేష్, ఎం విజయ కృష్ణ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబ్జి కుమారుడు డాక్టర్ అంజన్ గుండెపోటుతో మృతి

ప్రజాభూమి ప్రతినిధి ,పాలకొల్లు



పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లో ప్రముఖ వైద్యులు, మాజీ ఏం ఎల్ ఏ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి( బాబ్జి) ఏకైక కుమారుడు డాక్టర్ సిహెచ్ అంజన్( అంజిబాబు)( 55) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య,కుమారుడు, ఇద్దరు కుమార్తె లు కలరు. శనివారం ఉదయం డాక్టర్ అంజన్ కు గుండెపోటు రావడంతో దగ్గర్లోని న్యూ లైఫ్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపినట్లు తెలిసింది. డాక్టర్ అంజన్ మృతితో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. డాక్టర్ బాబ్జి ఏకైక కుమార్తె కూడా గతంలో విదేశాలు లో ఉండగా ప్రమాదం లో మృతి చెందడం, ఇప్పుడు ఏకైక కుమారుడైన డాక్టర్ అంజన్ కూడా చిన్న వయసులో మృతి చెందడం నియోజకవర్గంలోని ప్రజలందరూ దిగ్భ్రాంతి చెందుతూ విచారం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ బాబ్జి కి చరమాంకంలో ఇంత పెద్ద కష్టం రావడం పట్ల నియోజకవర్గ ప్రజలందరూ కన్నీటి పర్యంతం అవుతున్నారు.

**ప్రముఖుల సంతాపం**:డాక్టర్ బాబ్జి కుమారుడు డాక్టర్ ఇంజన్ ఆకస్మిక మృతి పట్ల మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మేక శేషుబాబు, కే గౌర్నాయుడు, జివి,పి బాబు,యు కబర్ధి, ఎర్రం చెట్టి పద్మారావు, పాముల రజనీ కుమార్, మామిడి చెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కడలి గోపి,ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు ఎం శ్రీనివాస్, అధ్యక్షుడు వి వెంకటరమణ, కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు, కోశాధికారి తోటరాంబాబు,సభ్యులు,చిన్న, మధ్య పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు కాగిత సూర్య నారాయణ, కాపిశెట్టి గోపాలరావు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణి చేసిన జోడాల

ప్రజాభూమి, టి. నర్సాపురం



తాను చదువుకున్న బోర్రెంపాలెం జడ్పీహెచ్ స్కూల్ కి తన స్వగ్రామానికి ఏదో చేయాలని తపించే ఉద్యోగులలో ముందు వరుసలో నిలిచిన మానవతావాది ఏ ఎస్ ఓ జోడాల వెంకటేశ్వరరావు. వీరు ప్రస్తుతం గోపాలపురం తాసిల్దార్ వారి కార్యాలయంలో ఏఎస్ఓగా పనిచేయుచున్నారు. చిన్నతనం నుండి సమాజానికి ఏదో సేవ చేయాలని తాపత్రయంతో నవోదయ మరియు ఇతర పోటీ పరీక్షలు అవసరమైన పుస్తకాలను ప్రతి సంవత్సరం తాళ్లపూడి గోపాలపురం బోర్రంపాలెం గ్రామాల్లో అందిస్తున్నారు. మూడు నెలల క్రితం అంబేడ్కర్ ఉద్యోగుల సంఘం స్థాపించి బొర్రంపాలెంలోని ఉద్యోగులందరినీ ఒక త్రాటిపై తీసుకొచ్చి డీఎస్సీ మెటీరియల్ 70 మంది కి అందించుటలో కీలకపాత్ర పోషించారు. ఈరోజు జాతీయ ఉపకార వేతన పరీక్షకు అవసరమైన మెటీరియల్ ను తన స్వగ్రామం అయిన బొర్రం పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థులకు తన తండ్రి జోడాల పుల్లారావు జ్ఞాపకార్థం అందించడం జరిగినదని ఆయన అన్నారు. జోడాల మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ పరీక్షలో ఉత్తీర్ణులైతే నాలుగు సంవత్సరాలు పాటు 20,000 చొప్పున విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్నందున ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉత్తీర్ణులు అవ్వాలని కోరారు. మీ ఉత్తీర్ణతను బట్టి వచ్చే ఏడాది మరింత మందికి ఈ పుస్తకాలు అందిస్తానని తెలియజేశారు. బొరంపాలెంలోని రెండు ప్రైమరీ స్కూల్స్ నవోదయ పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ షేక్ ఆలీ ,చిట్టి బొమ్మ సౌజన్య,దీపా ఈశ్వరి,ఎస్ఎంసి చైర్మన్ కంపసాటి రమేష్, టీచర్లు కొనకళ్ళ కృష్ణారావు , దీపా ఈశ్వరి,ప్రభాకర్,గొడుగు శ్రీను, కంభం వేణు పాల్గొన్నారు

## పెద్దవాగు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి
### ప్రాజెక్టును పునరుద్ధరించాలి.ప్రజా పందా..

ప్రజాభూమి, వేలేరుపాడు

గత సంవత్సరం సంభవించిన వరదల్లో పెద్ద వాగు ప్రాజెక్టు కట్ట తెగిపోయిన ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ,ప్రాజెక్టు పనులను పునరుద్ధరించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. శనివారం మేడిపల్లి గ్రామంలో ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగం , ప్రజలతో ఆ పార్టీ నాయకుడు సిరికొండ రామారావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, గత సంవత్సరం ప్రాజెక్టు తెగిన సమయంలో పంట పొలాలతో పాటు పశు నష్టం భారీగా వాటిలిందని ,ఆ సమయంలో ఆ గ్రామాలను సందర్శించిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అన్ని విధాల ఆదుకుంటామని బాధిత ప్రజలకు హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా నష్టపోయిన గృహాలకు, పశువులకు, పంట పొలాలకు నష్టపరిహారం అందించి ప్రాజెక్టు పనులను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గడ్డల ముత్యాలరావు, కట్టం ముత్యాలు, రాంబాబు, తుర్రం తమ్మయ్య, కట్టం రత్తమ్మ ,మడివి రంగమ్మ ,ఎస్కే మున్ని, కుంజా రామయ్య, రాజారావు, సుబ్బారావు, పోతయ్య, ధర్మయ్య తదితరులంతా పాల్గొన్నారు.



## వివాదాస్పద భూములను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో తీసుకోవద్దు
### - గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు..

ప్రజాభూమి, జీలుగుమిల్లి



వివాదాస్పద భూములను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో తీసుకోవద్దని - గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జీలుగుమిల్లి మండలం మధ్య బరికంలపాడు లో జరిగిన పిసా గ్రామసభ లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో తీసుకున్న పలు భూములకు అభ్యంతరం తెలుపుతూ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సాగులో ఉండి వివాదాస్పద భూములను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో తీసుకోవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ డిపో ఏర్పాటు ను వ్యతిరేకిస్తూ ఈ నెల 23 న జరిగే జరిగే వ్యతిరేక భారీ ప్రదర్శనలో ఏజెన్సీ నలుమూలల నుంచి గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొంటామని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ కర్మాగారానికి సంబంధించి డంపింగ్ ను ఎక్కడ పెట్టనివ్వమని గతం లో జరిగిన గ్రామ సభల్లో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు.గ్రామసభలు చర్చించడం జరిగింది అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు కాకి మధు మాట్లాడుతూ ఆదివాసులు తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తుంటే ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పేరుతో గిరిజనులు సాగులో ఉన్న భూములు తప్పుడు పత్రాలతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో పెట్టి డబ్బులు దండుకోవాలని గిరిజనేతరుల భూస్వాములు ఎత్తుగళ్ళు వేస్తూ గిరిజన చేతులు ఉన్న భూమిని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో పెడుతున్నారని విమర్శించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వచ్చే గిరిజనులు కూడ మా వాళ్ళేనని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పేరుతో గిరిజనుల, గిరిజనుల మధ్య వివాదం రేపేందుకు రెవిన్యూ యంత్రాంగం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.తక్షణమే గ్రామసభలోని అభ్యంతరాలు తెలిపిన ఆర్ అండ్ పెట్టిన అభ్యంతరాలను పరిధిలో తీసుకొని అభ్యంతరాలు వచ్చే గనుక వాటిని తక్షణమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు నుంచి తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళల ఆరోగ్యం ప్రతి ఇంటికి మంచిది
## సర్పంచ్ నక్క శ్యామల సోని వేదవ్యాస శాస్త్రి

పెనుగొండ ప్రజాభూమి ప్రతినిధి



పెనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శనివారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల సోనీ వేదవ్యాస శాస్త్రి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం ప్రతి ఇంటికి మంచిదని మహిళల్లో ఉన్న అనారోగ్య సమస్యలు పరీక్షించుకుని ఆరోగ్యంపై అవగాహన తెచ్చుకోవాలని తెలియజేశారు. అలాగే మహిళలకు ఈ మధ్యకాలంలో వస్తున్న అనారోగ్యాలకి ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించుట జరుగుతుందని అన్నారు.ఇంటింటికి వెళ్లి ఏఎన్ఎం,ఆశ వర్కర్లు మహిళాలకు అవగాహన కలగజేయాలని ఆదేశించారు.ఏవైనా అనుకోని ఆరోగ్య సమస్యలు మహిళకు ఉన్నట్లు అయితే ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకొవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని ప్రతి మహిళా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి, వార్డు సభ్యులు,సిద్ధాంతం గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు,దొంగ రావు పాలెం గ్రామ సర్పంచ్ రామలింగేశ్వర రావు, చిన్నమల్లం సర్పంచ్ చిట్టూరి సుబ్రహ్మణ్యం,రామన్నపాలెం ఎంపీటీసీ కృష్ణ కాంత్, పెనుగొండ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కౌరు. శ్రీనివాస్, తెలుగుదేశం నాయకులు వేంద్ర రాము,కూటమి నాయకులు,గ్రామ ప్రజలు,మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు అంత్యోదయ 35కిలోల రేషన్ బియ్యం ఇవ్వాలి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద మహిళలకు అంత్యోదయ 35 కిలోల రేషన్ బియ్యం ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంతంలోని దళిత ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో శనివారం బుట్టాయగూడెం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ మహిళల కోసం అనేక వాగ్దానాలు చేశారని, ఎన్నికల పూర్తయి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్నప్పటికీ మహిళల సమస్యల పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. మండలంలో దళిత పేద మహిళలకు పనులు లేక, వ్యవసాయ పనుల్లో యాంత్రికరణ పెరగడం వల్ల ఉపాధి లేక, ఆకలితో అలమటిస్తున్నారని, భర్తను కోల్పోయి పిల్లల్ని పెంచలేక పస్తులు ఉంటున్నారని అలాంటి మహిళలను గుర్తించి అంత్యోదయ కార్డు 35 కేజీల బియ్యంఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏపీలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో బిల్లు పాస్ చేసి జీవో తీసుకొచ్చి, మహిళలకు 35 కేజీలు రేషన్ తో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రెడ్డి గణపవరం, బుట్టాయగూడెం, అచ్చియ్యపాలెం తదితర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, బుట్టాయగూడెం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, శివుడు సావిత్రి, బొబ్బరి మరియమ్మ, అచ్చియపాలెం గ్రామానికి చెందిన తిరువీధుల సూరమ్మ,, మల్లిపూడి బాయమ్మ, కె. రాధ, ఎం.మార్త, బేబీ, ఎం. రాధ. తలారి రాణి, తదితరులు పాల్గొన్నారు.

## వరదల ప్రమాదంలో మృతి చెందిన మహిళలకు ఎక్స్గ్రేషియా త్వరగా ఇవ్వాలి

మాజీ శాసనసభ్యులు బాలరాజు
ప్రజా భూమి, జీలుగుమిల్లి



వరదల ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎక్స్గ్రేషియా అందజేయాలంటూ పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. ఇటీవల జీలుగుమిల్లి మండలం పూసుకుపాడు గ్రామానికి సంబంధించిన, మహిళలు ఇద్దరు కూలి పనుల నిమిత్తం ఖమ్మం జిల్లా, పనికి వెళ్లి వస్తూ ఉండగా వాగు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిందే వారి కుటుంబాలను, పోలవరం మాజీ ఎమ్మెల్యే, తెల్లం.బాలరాజు పరామర్శించి ప్రభుత్వం నుంచి వచ్చే ఎక్స్గ్రేషియా త్వరగా ఇవ్వాలని, ఇంకా దొరకని మృతదేహాన్ని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యవంతంగా బలపడాలి
### భూపతి రాజు ఇందిరాదేవి.



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బల్లిపాడు సచివాలయం వద్ద ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్. భూపతి రాజు ఇందిరా దేవి కార్యక్రమమును ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ శిబిరమునందు 108 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర. ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఐసిడిఎస్ ద్వారా పోషకాహారము అవగాహన శిబిరం. టిబి. కుటుంబ నియంత్రణ. కంటి పరీక్షలు క్యాన్సర్ పై స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంను . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. గ్రామ పెద్దలు భూపతి రాజు గోపాల రాజు. పాలమూరు సర్పంచ్ పంచదార వెంకట లక్ష్మీనారాయణ స్వామి నాయుడు. సొసైటీ డైరెక్టర్ దండు కాశీ వెంకట నరసింహా రాజు.సెక్రెటరీ గౌరీ భవాని. అంగర బాబురావు. పనమట కళ్యాణ్ కుమార్. ఆరేపల్లి వెంకట రమేష్. ఆయనపర్తి వెంకటేశ్వరరావు .. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్ జి ఉదయ్ చందర్.. సచివాలయం సిబ్బంది. ఎం ఎల్ హెచ్ పి లు. ఏ ఎన్ ఎం లు. హెల్త్ అసిస్టెంట్లు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ లో మెడికల్ క్యాంపు




ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామ సచివాలయం 3 వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించబడింది.దీని ద్వారా వృద్ధులకు, గ్రామ ప్రజలకు అవసరమైన వైద్యం అందించడం జరిగింది. అలాగే ఈ యొక్క కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ అనేటటు వంటి కార్యక్రమం భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి కామవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ , గ్రామ సర్పంచ్ అనూష భాగ్యరాజ్ , మాజీ ఏఎంసి చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు , మాజీ ఉప సర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ రావు , నెక్కలపు గంగాధర్ రావు , ఎస్ ఎం సి చైర్మన్ డాన్ దివాకర్ బొబ్బిలి ,గోధుమ మధు మల్లెల్లి కాంతారావు బిరుదుగడ్డ రాజేష్ అలాగే ఆశా వర్కర్లు, ఏఎన్ఎం నర్సులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు .

## హెలిపాడ్, కళ్యాణ వేదిక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాభూమి ప్రతినిధి :పాలకొల్లు



సెప్టెంబర్ 24న పాలకొల్లులో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు కుమార్తె వివాహ వేడుకకు రాష్ట్రం ముఖ్యమంత్రి హాజరయ్యేందుకు బ్రాడీపేట బైపాస్ రోడ్ లో సిద్ధం చేస్తున్న హెలిపాడ్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, హెలిపాడ్ ప్రాంతం మ్యాప్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. హెలిపాడ్ నిర్మాణం అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. భారికేడింగ్, ఐరన్ మెస్ ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం రామచంద్ర గార్డెన్స్ వెనుక లేఔట్ లో ఏర్పాటు చేస్తున్న కళ్యాణ వేదిక ప్రాంతాన్ని, మ్యాప్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, డిపిఓ ఎం. రామ్ నాథ్ రెడ్డి, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

ఆదివారం , 21 సెప్టెంబర్, 2025


## స్వఛాంధ్ర ప్రదేశ్ కు మూలం పారిశుధ్య కార్మికులే ఎంఎల్ఏ జ్యోతులనెహ్రూ

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



జగ్గంపేట నియోజకవర్గం గోకవరంలో స్వఛతాహీ సేవా కార్యక్రమం లో భాగంగా పారిశుద్య కార్మికులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.భారీగా జీతాలు పెంచేందుకు హామీ ఇచ్చి,పారిశుద్య కార్మికులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కంకణం కట్టుకున్నారన్నారు ఎమ్మెల్యే నెహ్రూ.ఆరోగ్యవంతమైన సమాజం కావాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య కార్మికులు సంతోషంగాను ,ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గొప్ప నిర్ణయం తీసుకున్నారని పారిశుద్య కార్మికులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి మెరుగైన వైద్యం అందించడం ఎంతో గర్వకారణమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలోభాగంగా ప్రతి శనివారం నిర్వహించే పారిశుధ్యంలో భాగంగా గోకవరంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్య కార్మికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని పారిశుద్ధ కార్మికులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కూడా పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని మనసులో ఉంచుకొని వారికి ప్రత్యేక సేవలందించడంఅనేఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. గోకవరం మండలంలో మైనర్ పంచాయతీలో 6000 వేల రూపాయలకే పనిచేస్తున్నారని, వారందరికీ జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడి 10,000 వేల రూపాయలు వచ్చే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. అదేవిధంగా గోకవరం మేజర్ పంచాయతీలో ఇప్పుడు ఇస్తున్నటువంటి 16,500 గాను ఇంకొక వెయ్యి రూపాయలు కలిపి 17,500 రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పారిశుద్య కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు చేతులకు గ్లౌజులు, మాస్కులు ,యాప్రాన్స్, చేతులు శుభ్రంగా కడుక్కునేందుకు డెటాల్ సబ్బులు, కొబ్బరి నూనె, ఐడిన్, కాటన్ , స్టీల్ వాటర్ బాటిల్ మొదలగు వస్తువులను కిట్ రూపంలో ఎమ్మెల్యే పారిశుద్య కార్మికులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన జనసేన పార్టీ ముందుంటుంది

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ వల్ల శరీరం అంతా కాలిపోయి అనారోగ్యం భారిన పడ్డ కోప్పన కృష్ణ కుటుంబానికి కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు,జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావు జనసేన నాయకులు సహకారంతో కోప్పన కృష్ణ కుటుంబానికి 10 వేలు రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం కొడవలు గ్రామంలో ఉన్న సిసి రోడ్లను డ్రైనేజీలను పరిశీలించడం జరిగింది. అక్కడున్న మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుని వెనువెంటనే సచివాలయం సిబ్బందికి ఫోన్ చేసి శానిటేషన్ పై జాగ్రత్త వహించాలని ప్రతిచోట పనులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.అలాగే దళిత మహిళలతో మాట్లాడుతూ వారి కళ్యాణ మండపం నిర్మాణానికి తమ వంతు సాహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బీసీ నాయకులు నక్క బద్రి,యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి,కొడవలి దళిత నాయకులు జోడ శ్రీను, జనసేన నాయకులు,కార్యకర్తలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మొక్కలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఐటిడిఎ పీఓ శుభమ్ నొక్వాల్ అన్నారు. ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించు సాసా (స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ) కార్యక్రమం మండలంలోనీ వి ఆర్ పురం బీసీ కాలనీ గ్రామంలో నిర్వహించారు. ఇందులో భాగంగా చింతూరు ఐటిడిఏ పీవో శుభమ్ నొక్వాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలను రోడ్డు సమస్యలను తెలుసుకుని పరిష్కరించారు. తరువాత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ సీజన్లో దోమలు అత్యధికంగా ప్రబలి ప్రజలు దోమ కాటుకు గురి అవుతారు, కావున దోమల నివారణ చర్యలలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని పీవో తెలిపి, అనంతరం మొక్కలు నాటారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ మండలంలో వరదలు వచ్చి తగ్గుతున్న సమయంలో పరిసరాలు శుభ్రముగా లేకపోతే రోగాలు సంక్రామించే అవకాశం ఉన్నందున ముంపు గ్రామాలలొ బ్లీచింగ్, క్లీనింగ్, క్లోరినేషన్, ఫాగ్గింగ్ చేపించుట జరిగింది అని పీవో కు తెలిపారు. అలాగే రేఖపల్లి పిహెచ్సి వైద్యుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోడి నరసమ్మ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కారం లక్ష్మి, మండల తహసిల్దార్ వై సరస్వతి, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ట్రైబల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జెఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రికల్ ఏఈ, ప్రముఖ రాజకీయ నాయకులు, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపర్తి, రమణయ్యపేటలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దేవా స్వచ్ఛ భారత్ ఘనంగా నిర్వహించిన కూటమి నాయకులు కార్యకర్తలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామ సచివాలయం నుండి స్వచ్ఛభారత్ ర్యాలీ శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యగా పాల్గొని గ్రామ పురవీధుల్లో




ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల పెదబాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి ఎంతో కొంత సేవ చేయడానికి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దేవాస్ స్వచ్ఛభారత్ నినాదంతో కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో పాటు ఆంధ్రాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాభివృద్ధికి ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్య లోపాన్ని తొలగించేందుకు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సదుద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని అభినందించారు వారు పిలుపునిచ్చిన ఈ కార్యక్రమానికి గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరూ నడుంబిగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మొదట ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటడం పరిసర ప్రాంతాలలో ఉన్న పారిశుద్ధ్యన్ని తొలగించడం తదితరు కార్యక్రమాలను చేపట్టారు.అదే విధంగా మండలంలోని రమణి పేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కూటమి నాయకులు టిడిపి నాయకులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దేవ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి శ్రేణులు పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దేవా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య లోపాన్ని తొలగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం నందు వృక్ష శాస్త్ర విభాగ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, ఆధ్వర్యంలో సాసా( స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర) కార్యక్రమంలో భాగంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. సునీత ముఖ్య అధితిగా పాల్గొని బొటానికల్ గార్డెన్ లో తొలి మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తు భూమి పై ఉన్న ప్రతి జీవి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని మొక్కలపై ఆదారపడి జీవించాలని మొక్కలు లేకపోతే మిగతా జీవరాసుల మగుగడ సాధ్యం కాదని, మొక్కలు మానవులకు, జంతువులకు ఆహారాన్ని, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, నూనెగింజలు, వస్త్రాలు, ఔషధాలు,ఆక్సిజన్. గాలి శుద్ధీకరణ, నేలసంరక్షణ, వాతావరణనియంత్రణ, జీవవైవిధ్యం వంటి అంశాలు మొక్కల ద్వారానే జరుగుతాయని కాబట్టి మనవంతుగా భావితరల మనుగడకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణ కాలుష్యాన్ని, ఆహార కొరతను తగ్గించాలని కోరారు. మొక్కలను నాటి పెంచితే అన్నీ జీవరాసులను పెంచినట్టేనని తెలియజేశారు, కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసినా బొటానికల్ గార్డెన్ లో సుమారు 200 మొక్కలు అధ్యాపక,అధ్యాపకేతర మరియు విద్యార్థులు నాటారు. ఇందులో ఎర్రచందనం,జామ, జీడిమామిడి,మామిడి,మారేడు, నెరేడు, దానిమ్మ, సపోట,ఉసిరి, సైకాస్, జామియా, అరకేరియ, కార్డిలీన, హెమిలియ, జంథోస్టెమొన్, సెర్బెర, ముర్రయ,పెడిలాన్థస్, బోగన్విల్లియ,ప్లూమేరియా, మొదలైన రకాల మొక్కలను నాటడం జరిగినది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ కె వేంకటేశ్వర రావు, అధ్యాపకులు డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ మరియు అధ్యాపకేత సిబ్బంది ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్దిని విద్యార్దులు పాల్గొన్నారు.


## విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### రాష్ట్ర జూడో అండర్ 19 విభాగానికి ఎంపికైన ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థులు..

### కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శారద

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడా విభాగాలలో నైపుణ్యాలను సంపాదిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శారద శనివారం అన్నారు.జగ్గంపేట లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో అండర్ 19 విభాగంలో ఏలేశ్వరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు,డి కీర్తన, జె. సాయి లావణ్య, వై రమ్య లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శారద తో పాటు పాఠశాల అధ్యాపకుల బృందం పాల్గొని చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శారద మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులు అందరూ విద్యతోపాటు క్రీడల్లో కూడా విశేషంగా రాణిస్తున్నారని తద్వారా పాఠశాలకు కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తున్నాయని వారిని అభినందిస్తూ అన్నారు. ఏలేశ్వరం గురుకుల పాఠశాల గ్రామస్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడలలో విద్యార్థులు పాల్గొని మంచి కీర్తిని తెస్తున్నారని ఆమె సంతోషంతో కూడిన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటి వాడిని పెంచే బాధ్యత కూడా తీసుకుని పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతలో భాగంగా విద్యార్థులు వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ పాఠశాలలో చేస్తున్న కృషి వారి జీవితాలలో బంగారు బాటవుతుందని ప్రిన్సిపల్ చంద్ర శారద అభిప్రాయం వ్యక్తం చేశారు.

## శ్రీ గీతంలో ఫుడ్ ఫెస్టివల్

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి శ్రీ గీతం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించమని కరస్పాండెంట్ వి ఎస్పి చౌదరి అన్నారు. సుమారు 200 రకాల వంటలు తయారుచేసి విద్యార్థులతో పంపించారని, వారందరినీ అభినందిస్తున్నానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు కొన్ని రకాల వంటకాలు తెలియని పరిస్థితి అయిందని తెలిపారు. గ్రామీణ వంటకాలను ప్రతి ఒక్కటి విద్యార్థులకు తెలిసేలా, అవి తింటే కలిగే ప్రయోజనాలు, విద్యార్థులకు వివరించడం జరిగింది. రక్తహీనత ఇటీవల కాలంలో చాలామంది విద్యార్థులకు లోపిస్తుందని, చిన్నతనంలోనే కళ్లద్దాలు వేయించవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు. వివిధ రకాల వంటకాలలో విద్యార్థులకు పోషక విలువలు ఇచ్చే ఆహార వంటకాలు తయారు చేయాలని ముఖ్య ఉద్దేశంతో ఫుడ్ ఫెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. వీటిలో రుచికరమైన, బల వర్ధకమైన ఆహారాలు రుచి చూచి మొదటి మూడు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## యూటీఎఫ్ రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఈ నెల 25న విజయవాడలో ఆర్థిక విద్యారంగా సమస్యలపై జరిగే యూటీఎఫ్ రణభేరి బహిరంగ సభలో మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ, యూటీఎఫ్ మండల అధ్యక్షులు కె వెంకట్. కార్యదర్శి యన్ జగదీష్ పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా మండలంలోని ఏ హెచ్ ఎస్ సోములగూడెం, జడ్పిహెచ్ఎస్ విఆర్ పురం పాఠశాలలలోని ఈ నెల 25 న జరిగే యూటీఎఫ్ రణభేరి బహిరంగ సభ పోస్టర్లను శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ పురం మండల కమిటీ సభ్యులు యస్ అజయ్, యన్ రామకృష్ణ, యం బాబు, టి అర్జున్ యన్ ప్రసాద్, యూటీఎఫ్ జిల్లా అడిట్ సభ్యులు డీ వి వి సత్యనారాయణ. మరియు మండల యూటీఎఫ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన గీత

యు. కొత్తపల్లి ప్రజా భూమి



ఇటీవల కాలంలో మరణించిన బాధిత కుటుంబాలను కాకినాడ మాజీ ఎంపీ, పిఠాపురం వైసిపి ఇన్చార్జ్ వంగా గీత శనివారం పరామర్శించారు. వాకతిప్ప, ఉప్పాడ, శ్రీరాంపురం గ్రామాలకు చెందిన సత్యవతి, ధోని కాశమ్మ, కొయ్య ముసలమ్మ మృతి చెందగా, ద్విచక్ర వాహన ప్రమాదానికి గురైన పల్లా ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, రాష్ట్ర వైసీపీ నాయకులు రావు చిన్నారావు, సర్పంచ్ పాలని దొరబాబు, గోపి హరిబాబు, రాష్ట్ర గ్రీవెన్స్ కార్యదర్శి జ్యోతుల బాబులు, ఎంపీటీసీలు మెరుగు ఎల్లాజీ, గోగు బుజ్జి, బొందు రాంబాబు, గంటా శ్రీనివాస్, కడారి సతీష్, యాదాల నాగేంద్ర, బండి సత్తిబాబు, కంబాల దొరబాబు, గురిసే సతీష్ రెడ్డి, బత్తిన రాణి, పిఠాపురం వైసీపీ పట్టణ అధ్యక్షుడు రావు మాధవరావు, సాకచిన్నబ్బాయి , జిల్లా సుధీర్, బోడపాటి రాజేష్ పాల్గొన్నారు

## బీసీ కాలనీ గ్రామాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల పరిధిలోని వడ్డిగూడెం పంచాయతీ బీసీ కాలనీ గ్రామాన్ని చింతూరు ఐటిడిఏ పీవో శుభమ్ నొక్వాల్ శనివారం సందర్శించారు. ఆ యొక్క కాలనీలోని కొన్ని వీధులకు నీటి సమస్య ఉన్నదని, సీసీ రోడ్లు తదితర సమస్యలను స్థానికులు పీవో దృష్టికి తీసుకువెళ్లారు, ముఖ్యంగా బీసీ కాలనీకి సంబంధించిన పోలవరం ప్రాజెక్టు నష్ట పరిహారానికి సంబంధించిన స్ట్రక్చర్ వేల్యూ నోటీసులు ఇచ్చి సమస్యను త్వరగా పరిష్కరించాలని కాలనీ ప్రజలు ప్రాజెక్ట్ అధికారి వారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్పందించిన ప్రాజెక్టు అధికారి సమస్యను సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డీగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి నరసమ్మ, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, ముత్యాల సిద్దు, బొర్రా ఆది, ముత్యాల చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ఉపసర్పంచ్ కోట్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు ప్రసన్న, శంకర్, శ్రీను, ఏసుబాబు, పులివెందుల శివ, పలివెల నాగేశ్వరరావు, బీసీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యు బి ఎం కుమార్ ను పరామర్శించిన.... రాష్ట్ర అధ్యక్షులు బలిశెట్టి దామోదర్ రావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఈ భూమి మీద జీవించినంత కాలంలో ప్రతి మనిషి ఏదో ఒక అనారోగ్యానికి గురవుతారని అంతమాత్రాన అది శాశ్వతం కాదని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఏలేశ్వరం ఎంప్లాయీస్ యూనియన్ డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పని భారం ఒత్తిడి వల్ల అనారోగ్య సమస్య లతో వస్తుంటాయన్నారు. అంతమాత్రాన ఆందోళన పడరాదని కుమార్ కు ధైర్యం చెప్పారు. ఏలేశ్వరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యుపిఎం కుమార్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ లో ఏ కార్మికుడికైనా చిన్న సమస్య వచ్చినట్లయితే యూనియన్ నాయకులు ముందుండి ఆ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపడం జరుగు తుందని ఈ యూనియన్ యొక్క ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పులి జార్జిబాబు, కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఇండీష్ ,పి సత్యానందం, రీజినల్ నాయకులు ఎం ఆర్ వి స్వామి,మోహన్ తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

ప్రజాభూమి గండేపల్లి.



స్వచ్ఛతాహి కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రమైన గండేపల్లి లో పారిశుధ్య కార్మికులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మెడికల్ కిట్లు పంపిణీ చేసి వారందరినీ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు వారు చేసే సేవలు వెలకట్టలేనివని మండలంలో 55 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఏ విధమైన వైద్యమైన చేయించడానికి తాను అండగా ఉంటానని తెలిపారు. శానిటేషన్ కిట్లతోపాటు వాటర్ బాటిల్ కూడా పారిశుధ్య కార్మికులకు అందించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ పారిశుధ్య కార్మికులకు సుమారు పదివేలు రూపాయలు వేతనాలు ఇచ్చేందుకు డిసెంబర్ నాటికల్లా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కరరావు, కంటిపూడి సత్యనారాయణ, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, ఎలమాటి కాశి, సుంకవల్లి రమేష్, రెడ్డి సుబ్బారావు, చాగంటి సత్యనారాయణ,శీలా మంతుల వీరబాబు, అడబాల ఆంజనేయులు, ములంపాక సురేష్,బొండా శ్రీను బాబు, రామకుర్తి నరసింహ,ఎంపీడీవో కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, డాక్టర్ నరేష్, సురేంద్ర ఏవో కర్రి చంద్రరావు, కార్యదర్శులు తరంగిణి, శిరీష, చంద్రశేఖర్, పారిశుద్ధ్య కార్మికులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు

# కొండూరు సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన సర్పంచ్.



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని కొండూరు గ్రామ సచివాలయంలో శనివారం సర్పంచ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధార్థ మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో రోజురోజుకు పచ్చదనం అంతరించి పోతోందన్నారు. దీంతో ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం పచ్చదనంతోనే వాతావరణ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి ఉద్యోగి, ప్రతి విద్యార్థి, ప్రతి మహిళ ఒక్కో మొక్కను నాటి సంరక్షించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. పచ్చదనం అభివృద్ధి చెందిన రోజునే వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. వర్షాలు కురిస్తే సమృద్ధిగా పంటలు పండుతాయి అన్నారు. పంటలు ఏ దేశంలో బాగా పండుతాయో ఆ దేశం అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. దీనికి మూలాధారమైన పచ్చదనాన్ని పెంపొందించడమే మన బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ అభివృద్ధి చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, భావ వికాసాన్ని అభివృద్ధి చేయాలని వక్తలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సంతేబిదనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.జాబేజ్ కు షీరోస్ పుస్తకాన్ని అందజేశారు. ఈ పుస్తకం విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, భావ వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆయా వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనూరాధ, నరసింహమూర్తి, రాజశేఖర్ రెడ్డి, తాహెరా బేగం పాల్గొన్నారు.

## బ్యూటీషియన్, కంప్యూటర్ ఉచిత శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బ్యూటీషియన్, కంప్యూటర్లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి బి.హరికృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు మూడు నెలల పాటు ఉచిత బ్యూటీషియన్, కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్కిల్ హాబ్ కో ఆర్డినేటర్ కే.శివప్రసాద్ ను 9676706976 నెంబర్ లో సంప్రదించాలన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలల మొక్కలు నాటే కార్యక్రమం

ప్రజా భూమి, లేపాక్షి




మండల పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భూమాత ప్లానెట్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ప్రిన్సిపల్ మధుసూదన్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో మొక్కలను నాటి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజురోజుకు పచ్చదనం అంతరించిపోతుందన్నారు. ఒక చెట్టు నరికితే 100 మొక్కలను ఆ నరికిన వారికి నాటించడమే ఒక శిక్షగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. గురుకుల పాఠశాల ప్రాంగణమంతా మొక్కలు నాటి సంరక్షించాలని విద్యార్థులకు తాసిల్దార్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా రూపుమాపాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ప్రిన్సిపాల్ మధుసూదన్లను ఫౌండేషన్ ప్రతినిధులు సత్కరించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు గురు ప్రతాప్ గాంధీ, కార్యదర్శి సింధుజ, కోశాధికారి మానేపల్లి ఆదిమూర్తి, ట్రస్టి మంజుల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పక్కదారి పట్టిస్తే చర్యలు - తహశిల్దార్

ప్రజాభూమి, ముదిగుబ్బ

ఎరువుల దుకాణదారులు యూరియాలో అవకతవకలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ నారాయణస్వామి హెచ్చరించారు. శనివారం ఆయనతోపాటు మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, పోలీసులు ముదిగుబ్బలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను దుకాణంలో ఉన్న స్టాకు పుస్తకాలకు ఉన్న వ్యత్యాసాలను పరిశీలించారు. యూరియా కోసం వచ్చిన రైతులను పట్టాదారు పాస్ పుస్తకం రకాలు తీసుకొని రెండేసి చొప్పున పంపిణీ చేయాలని సూచించారు. రైతులు కొన్న ప్రతిదానికి రసీదులు ఇవ్వాలని చెప్పారు. నిషేధిత మందులు ఎరువులు అమ్మిన అనుమతులు లేని చోట విక్రయాలు సాగించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## నూతన న్యాయస్థాన భవన నిర్మాణాలకు సహకరించండి

### -జిల్లా న్యాయమూర్తికి విన్నవించిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురంలో నూతన న్యాయస్థానం భవన నిర్మాణాలకు సహకరించాలని జిల్లా న్యాయమూర్తి భీమారావుకు స్థానిక బార్ అసోసియేషన్ ప్రతినిధులు నిర్వహించారు. శనివారం సీనియర్ సివిల్ న్యాయస్థానం వార్షిక తనిఖీ నిమిత్తం విచ్చేసిన జిల్లా న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్ప లు అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యల సమక్షంలో కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక న్యాయస్థానాలను పశుసంవర్ధక శాఖ అధీనంలో ఉన్న భవన సముదాయంలో తాత్కాలిక పద్ధతిపై నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనివల్ల అటు న్యాయమూర్తులు, ఇటు న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. పాత న్యాయస్థానం సముదాయంలో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక న్యాయస్థానం భవన సముదాయాలను కూలగొట్టకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు జిల్లా న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. పాత భవన సముదాయాలను పగలగొడితే ప్రభుత్వం నూతన భవన సముదాయాల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇందుకు జిల్లా న్యాయమూర్తి స్పందిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులను సమన్వయం చేసుకొని ఐకమత్యంతో మీ పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి మిగిలిన సమస్యలను ఉన్నత న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లనట్లు తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, ఇందాద్,శివశంకర్,జయరాం, వెంకటేష్, ఆసిఫ్ పాల్గొన్నారు.

## దళితవాడలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

### -రూ.2కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషితో హిందూపురం మున్సిపాలిటీలోని దళిత వాడలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. దళితవాడలోమౌలిక వసతుల సదుపాయం కోసం ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రూ.2కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ దళిత కౌన్సిలర్లు, నాయకులతో సమావేశం అయ్యారు. మున్సిపాలిటీకి మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితవాడలోనే అభివృద్ధికి వినియోగించాలని దళిత కౌన్సిలర్ లు సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో హిందూపురం మున్సిపాలిటీ వార్డులలో ఉన్న ఎస్సీ కాలనీల్లో మురికి కాలువలు, రహదారులు, వీధి దీపాల సమస్యలతో పాటు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా కమ్యూనిటీ హాల్ వంటి సమస్యల పరిష్కారానికి ఈ నిధులను ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కు దళిత నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్లు నాగేంద్రమ్మ, సతీష్ కుమార్, నాయకులు జయసింహ, సుమో సీన, మోద శివ, సుబ్బయ్య, మహేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రా - స్వచ్ఛాంధ్రా.....

### -కంపోస్ట్ యార్డ్ లో 2 వేల మొక్కలు నాటిన అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్వచ్ఛత హే సేవా 2025 వారోత్సవాలలో భాగంగా ప్రతి మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ – ఆంధ్రా కార్యక్రమంలో చిన్నగుడ్డం పల్లి కంపోస్ట్ యార్డ్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రీన్ ఏపి అనే నినాదంతో 2 వేల మొక్కలు నాటేందుకు నిర్ణయించినట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది మనందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. కంపోస్ట్ యార్డ్ చుట్టూ 2 వేల మొక్కలు నాటడం వల్ల భవిష్యత్తులో పెద్ద వనంలా మారనున్నదని, దీని వలన పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లోనూ, బయట చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారంను ఉంచకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు లాంటివి వాడకం వలన ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర పనిచేసే చోట, శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ – ఆంధ్ర, స్వచ్ఛ – ఆంధ్రగా, స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దుకుందామని, పుర ప్రజలందరికీ పిలుపునిచ్చారు. అనంతరం అందరితోనూ స్వచ్ఛత హే సేవా ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, నాగేంద్రమ్మ, టీడీపీ నాయకులు దుర్గా నవీన్ హరీష్ కుమార్, నజీర్, డి.ఈ.ఈ. లు లోకేష్, మదన్, ఏ.ఈ. రాజేంద్ర, సానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపు అందరి బాధ్యత -నాయకుల శ్రమదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోడల్ కాలనీలోవార్డు కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గొప్ప కార్యక్రమంలో స్వచ్ఛతా హి సేవా పేరుతో నరేంద్ర మోదీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం, మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, హిందూపురం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్నారని చెప్పారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, రహదారులను శుభ్రం చేయడం, దోమల బెడద లేకుండా కలుపు మొక్కలను తొలగించడం వంటి శ్రమదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, టిడిపి నాయకులు మురళి దేశాయ్, వార్డు ఇంచార్జి అరుణమ్మ, దస్తగిరి, శానిటేషన్ ఇన్స్ పెక్టర్ శంకర్, బిజెపి సీనియర్ నాయకులు డాలేశ్వర్, శివప్ప, రామాంజి, మంజు, శంకరమ్మ, నాగలక్ష్మి, అలివేలు, స్వప్న, రమేష్, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

### -ఎంజిఎం క్రీడా మైదానంలో సిమెంట్ బల్లల ఏర్పాటు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమాజాభివృద్ధి కోసం రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డి.ఎస్.పి. మహేష్ పేర్కొన్నారు. శనివారంరోటరీ క్లబ్ సౌజన్యంతో మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ఆయా బల్లలను చైర్మన్ తో పాటు కమిషనర్, డీఎస్పీ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, క్రీడా మైదానంలో ఆరోగ్యం కోసం నడిచే పాదచారుల సౌకార్యార్థం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సహకారం బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాదచారులు సేద తీరేందుకు గాను ఐదు సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బల్లల ఏర్పాటుకు రోటరీ క్లబ్ సభ్యులు నారాయణ, శివయ్య , రేవూరు అరుణ్ కుమార్, పోస్టల్ శ్రీనివాసులు, నంబూరి సుమంత్ ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు రోటరీ క్లబ్ సిద్ధంగా ఉన్నట్ల అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ ,కార్యదర్శి శ్రీధర్ గౌడ్ లు తెలిపారు. అనంతరం చైర్మన్, కమిషనర్, డి.ఎస్.పి లను రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు వరదరాజులు, రంగారావు, ఆదినారాయణ, తిమ్మారెడ్డి, రమేష్, గోపాలకృష్ణ, రాయల్ గోపాల్, వెంకట్ రమణ, బద్రీనాథ్, ఆనంద్,విజయ్ కుమార్, గిరిధర్, శివ ప్రసాద్, విద్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన సాధన హై స్కూల్ విద్యార్థులు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఈనెల 15వ తేదీనఅనంతపురం పట్టణంలోని లలిత కళా పరిషత్ వేదిక నందు జానపద మహా బృంద నృత్యం దాదాపుగా 2000 మంది శిష్య బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ధర్మవరం పట్టణానికి చెందినటువంటి చందు డాన్స్ అకాడమీ వారి శిష్య బృందం పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారు,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు,మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు విచ్చేయడం జరిగినది.ఈ కార్యక్రమం నందు నృత్యం చేసినటువంటి చిన్నారులు అందరికీ కూడా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్,మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్ , రంగస్థల సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం వారి సర్టిఫికెట్ అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా సాధన స్కూల్ కరస్పాండెంట్ ఎన్ సీతాపతిరావు డాన్స్ మాస్టర్ చంద్రశేఖర్ విజేతలను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మా పాఠశాలలో చదువుతోపాటు పట్ల సాంస్కృతిక కార్యక్రమాలు లో కూడా ప్రతిభ కనబరచడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## క్రికెట్ లో క్రీడా స్ఫూర్తితో మెలగాలి

### -హెచ్.ఎన్.కే పండిట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. హిందూపురం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్.ఎన్.కే. పండిట్ స్మారకార్థం టాలెంట్ హంట్ అకాడమీ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం మున్సిపల్ చైర్మన్, డి.ఎస్.పి వీకే మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం లో క్రీడా అభిమానులకు క్రికెట్ వినోదాన్ని అందించే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. మంచి క్రీడా వినోదాన్ని అందించి ప్రతిభావంతులైన క్రికెటర్లుగా తయారు కావాలని తెలిపారు. హెచ్.ఎన్.కే పండిట్ అధ్యక్షులుగా ఉండే సమయంలో హిందూపురంలో క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన పేరిట క్రికెటర్లు టోర్నమెంట్ నిర్వహించడం క్రీడల పట్ల ఆసక్తిని తెలుస్తుందన్నారు. 12 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ శని, ఆదివారాలు మాత్రమే మ్యాచులు నిర్వహించే పద్ధతిలో మూడు నెలల పాటు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రవికాంత్, ఆనంద్ నజ్మల్, దీపక్, నగేష్, సన్నిపండిట్, పీడీ లోకనాథ్ వివిధ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## రూప రాజా పీ సి ఎం ఆర్ పాఠశాలలో ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



మండల పరిధిలోనినాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పీ సి ఎం ఆర్ పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకుని దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు దుర్గాదేవి, మహిషాసురుడు,శ్రీరాముడు సీత, రావణాసురుడు వేషధారణలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ, భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలు, కలగలిపిన భూమి భారతదేశంలో హిందువులు జరుపుకొనే అతి పెద్ద పండుగలలో దసరా పండుగకు ఎంతో విశిష్టత ఉంది అని తెలిపారు.ఈ దసరా పండుగ జరుపుకోవడానికి ఎన్నో పురాణ కథలు,చరిత్రలు ఉన్నాయి అని తెలిపారు.వివిధ ప్రదేశాల్లో వివిధ రకాలుగా ఈ పండుగను జరుపుకుంటారు అని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ దసరా పండుగ ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్,కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లేపాక్షి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం మాసోత్తవాలు

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లో ని రెండవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి కార్యకర్త సంపూర్ణ ఆధ్వర్యంలో పౌష్టికాహారమాసోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు ఆహార నియమాలపై పలు సూచనలు, సలహాలను అందజేశారు. గర్భవతులుగా ఉన్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకుంటారో బాలింతలుగా ఉన్నప్పుడు కూడా అటువంటి ఆహారమే తీసుకోవాలని పేర్కొన్నారు. బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం క్రమం తప్పక తీసుకోవాలని సూచించారు. బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను తీసుకోవచ్చునని పేర్కొన్నారు. బాలింతలకు ఆహార నియమాలు ఉండవని సూచించారు. కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత



ప్రజాభూమి,పులివెందుల

మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అని ఏటీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం స్థానిక నారాయణ పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలను జరుపుకున్నా రు. ఈ కార్యక్రమానికి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొని ముందుగా అమ్మవారికి పులమాల వేసి కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా దసరా పండుగ యొక్క విశిష్టత గురించి వివరించి ఒక్కొక్క రోజు అమ్మవారు మనకు తొమ్మిది రూపాల్లో దర్శనము ఇస్తుందని వివరించారు ప్రతి ఒక్కరి మీద ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆకాంక్షించారు, అనంతరం విద్యార్థులు అమ్మవారి తొమ్మిది రూపాల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ మనకు ఎంతో ప్రాముఖ్యత ఉన్న పండుగ అని అందరూ భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని అప్పుడే ఆ అమ్మవారి కటాక్షం మనకు లభిస్తుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి, ఇ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, ఉపాధ్యాయు లు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా స్వర్ణంద్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

నరవకాటిపల్లి గ్రామ పరిధిలోని ఒంటిమిట్ట డంపింగ్ యార్డులో నేడు స్వర్ణంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, ఒంటిమిట్ట ఎంపీడీవో శ్రీమతి సుజాత, ఉపాధిహామీ ఏపీఓ శ్రీ శివశంకర్ రెడ్డి, సూపర్ వైజర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు గ్రామ పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ, గ్రామస్థులతో కలిసి పరిశు భ్రతకు అంకితంగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ బి. నాగరాజు, టిడిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యం. రవిశంకర్, యం. పెద్ద సుబ్బయ్య, రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు అలాగే ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులపతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ తులసిరెడ్డి, ఒంటిమిట్ట సచివాలయం సెక్రటరీ సుధాకర్, నరవకాటిపల్లి సెక్రటరీ చంద్ర, ఒంటిమిట్ట మరియు నరవకాటిపల్లి అంగన్వాడీ టీచర్లు, డంపింగ్ యార్డు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

## ఆధ్యాత్మిక అనుభూతి పొందేందుకు వారంలో ఒకరోజు దేవాలయం దర్శనం



ప్రజాభూమి, పులివెందుల


ప్రతి హిందువు వారంలో ఒకరోజు దేవాలయ దర్శ నం కార్యక్రమంలో పా ల్గొ నా ల ని హిందూ సంఘాలు తెలిపాయి. శనివారం హిందూ సంఘాల ఆధ్వర్యం లో వారంలో ఒకరోజు దేవాలయ దర్శనం కార్యక్ర మంలో భాగంగా హిందూ సోదరులు పాత మార్కె ట్ లో ఉన్న ఆంజనేయస్వామి వద్ద నుంచి తూర్పు ఆంజనేయ స్వామి వద్ద వరకు కాలినడకన నడిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మార్కెట్ లో ఉన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరూ దేవాలయంలో దేవుడిని వారానికి ఒకసారి అయి నా దర్శించుకోవాలన్నారు. దేవాలయాలు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తాయని, భక్తులకు దేవాలయ దర్శనంతో ఆధ్యాత్మిక అనుభూతిని పొందవచ్చుఅని వారు తెలిపారు. ప్రతి శనివారం మార్కెట్లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయము నుంచి తూర్పు ఆంజనేయస్వామి దేవాలయం వరకు వారానికి ఒకరోజు దేవాలయ దర్శనం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి హిందూ సోదరులు పాల్గొనాలని వారు కోరారు.

## పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ప్రాణధారం

### - ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

ప్రజాభూమి, వేంపల్లె

మానసిక వికాసం, పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ప్రాణాధారమని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన సముదాయాల వద్ద పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని నినాదాలు చేశారు. అనంతరం మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.శ్రీకాంత్ రెడ్డి, డా.సుధాకర్, కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, వినోద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## భావితరాలకు వెలుగు జాడ మన గురజాడ అప్పారావు

### జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ భాష



ప్రజాభూమి ఒంటిమిట్ట:

గురజాడ అప్పారావు జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న అధికారికంగా జరిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సమీర్ బాష పేర్కొన్నారు. గురజాడ భావాలకు అనుగుణంగా రచనలు చేసే తెలుగు రచయితలకు మరియు సాహిత్యం అధ్యయనం చేస్తున్నవారిలో ప్రతీవ సంవత్సరం ఒక్కరిని పురస్కారంతో గౌరవించాలని సూచించారు ఈ సందర్భంగా, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం భాకరాపేట వద్ద ఉన్న 11 బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురజాడ జయంతి పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు "దేశమును ప్రేమించుమన్నా" అనే గీతాన్ని ఆలపించగా, గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు సమీర్ బాష మాట్లాడుతూ, గురజాడ సాహిత్యం సమాజంలో ప్రేమ, సద్వినియోగం, దేశభక్తి, మరియు మానవత్వానికి మార్గదర్శకమని తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు కూడా గురజాడ దృష్టిలో దేశభక్తి అంటే కుల మత భేదాలు లేకుండా ప్రేమతో జీవించడమే అని అన్నారు ఇక విజయనగరంలోని గురజాడ అప్పారావు నివాసగృహం అన్యాక్రాంతమవుతోందన్న వార్తల నేపథ్యంలో, ప్రభుత్వమే ఆ ఇంటిని రక్షిస్తూ, అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూనస్, రామ సుబ్బారెడ్డి, సిరాజుల్ల, రవిశంకర్, పోతులూరయ్య, నరసింహులు, మౌలాలి, హేమంత్, మాధవి లత, రాజమ్మ, పరమేశ్వరి, సుమతి, సుజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్డి వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ను నియమించాలి

### రెడ్డి కార్పొరేషన్ కు రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలి

### ఆర్డీఓ కు ఆర్ సి డి ఎస్ సొసైటీ వినతి



ప్రజాభూమి, పులివెందుల

రెడ్డి వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని, రెడ్డి కార్పొరేషన్ కు 2000 కోట్లు నిధులు కేటాయించాలని, పులివెందుల పట్టణంలో ని స్థానికఆర్డిఓకార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్యకు శనివారం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సర్వోత్తమ్ రెడ్డిల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షలకుపైగా జనాభా కలిగిన రెడ్డి కమ్యూనిటీ స్వాతంత్ర్య ఉద్యమం, రాజకీయాలు, విద్య, వ్యవసాయం, దానధర్మాలు, సామాజిక సేవ రంగాలలో విశేష కృషి చేసిందన్నారు. అయినా ఇప్పటివరకు ప్రభుత్వాలు ప్రత్యేకంగా రెడ్డి వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని, ఇతర కులాలకు ఇప్పటికే కార్పొరేషన్లు ఏర్పాటు చేసి,నిధులు కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పా టు చేసి కార్పొరేషన్‌కు కనీసం రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కార్పొరేషన్‌కు చైర్మన్‌ను తక్షణమే నియమించాలని, కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్య సహాయం,పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి రుణాలు అందించాలన్నారు. రైతులకు పాడి పరిశ్రమ, వ్యవసాయ ఆధారిత రుణాలు, మహిళ ల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి పథకాలు కల్పించాలన్నారు. ఆర్ సి డి ఎస్ డిమాండ్లను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వెంటనే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిరిగిరెడ్డి రఘురామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగపు కార్యదర్శి ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి, కే విజయభాస్కర్ రెడ్డి, సి నాగిరెడ్డి, ఎం గంగిరెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుంది

### లోక కళ్యాణ్ మేళాను సద్వినియోగం చేసుకోండి :మెప్మా పీడీ కిరణ్ కుమార్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాల యం సమీపంలో ఏర్పాటుచేసిన పిఎం స్వానిధి లోక కళ్యాణ్ మేళాకు విశేష స్పందన లభించింది. శనివారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణంలోని చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెప్మా పిడి కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాముడు , హరి ప్రసాద్ రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా,పులివెందు ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ యాదవ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్, సిఎంఎం నాగలక్ష్మి, సి ఓ రామాంజనేయులు తదితరులు పాల్గొని చిరు వ్యాపారులకు పిఎం స్వానిధి ద్వారా చేకూరే లబ్ధి గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా పిడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల కోసం, వారి కుటుంబాల అభివృద్ధి కోసం పిఎం స్వానిధి పథకాన్ని అమలు చేస్తూ ఉన్నారని ప్రతి చిరు వ్యాపారి ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకుని వారి కుటుంబాల అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చిరు వ్యాపా రులు తమ కుటుంబాలు అభివృద్ధి వ్యాపార నిమిత్తం లోన్లు కావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు .చిరు వ్యాపారుల వివరాలను అధికారులు నమోదు చేసి ప్రతి ఒక్కరి కుటుంబాలు అభివృద్ధి జరిగేందు కోసం పిఎం స్వానిధి పథకం కింద 15 వేల రూపాయల లోన్ మంజూరు చేస్తామని, హామీ ఇచ్చారు. తీసుకున్న లోను డబ్బులను సక్రమంగా చెల్లిస్తే 25 వేల రూపాయలు మంజూరు చేస్తామని ఇది చెల్లించిన తరువాత 50వేల రూపాయలు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితమృత సేవా సమితి అధ్య క్షులు రాజు పులివెందుల పట్టణంలోని అన్ని బ్యాంకుల అధికారులు, ఆర్పీలు , మహిళలు ,వీధి వ్యాపారులు ,చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పులివెందుల మనందరి బాధ్యత

### మునిసిపల్ కమీషనర్ రాముడు

### పర్యావరణ సమతుల్యత కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

### రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ భాషా, మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్



ప్రజాభూమి, పులివెందుల

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ పులివెందుల మనందరి బాధ్యత అని పులివెందుల మునిసిపల్ కమీషనర్ రాముడు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్ర మం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో హరితాం ధ్రప్రదేశ్ కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో భాగంగా డ్వామా కార్యా లయం ప్రాంగణం లో దాదాపు 600 మొక్కలు నాటే కార్యక్రమం మునిసిపల్ కమీషనర్ రాముడు, మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ భాషా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు మొక్కలు నాటి, నీరు పోసి ప్రారంభించారు. అనంతరం మునిసిపల్ పరిధిలోని రింగ్ రోడ్లు చీపురు చేతబట్టి శుభ్రం చేశారు. అలాగే రోడ్ లకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ పులివెందుల కోసం పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉంటూ స్వచ్ఛ పులివెందుల కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ హాఫిజ్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షంచడం అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడు తూ పరిసరాల పరిశుభ్రత తోనే ప్రతి కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి,కౌన్సిలర్ లు ఖాదర్, రాజశేఖర్ రెడ్డి డ్వామా సిబ్బంది, మునిసిపల్ డి ఈ లు, శానిటరీ ఇన్ స్పెక్టర్ లు సిబ్బంది, సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు

ప్రజాభూమి, పులివెందుల

స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర లో భాగంగా శనివారం పులి వెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వనా చిన్నప్ప ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శ్రీమతి కళ్యాణి రెడ్డి, వెలవలీ సుధీర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతి చాలా ముఖ్యమ ని పచ్చని చెట్లు ఉన్నప్పుడే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని, మొక్కలు పెంచడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా ఆక్సిజన్ అనేది ప్రాణవాయువు అది కేవలం పచ్చని చెట్లతోనే సాధ్యమని, కనుక మొక్కలు నాటడం మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వాణిజ్య శాఖ గంగాదేవి , దేవిరెడ్డి హిమజ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుపాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి ని కలిసిన జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని శనివారం పులివెం దుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి విజయవాడలోని చంద్రబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి పులివెందుల పరిస్థితుల గురించి జెడ్పిటిసి లతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.వచ్చే ఎన్నికలు కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. పులివెందుల ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆమెకు తెలిపారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి ద్వారా అందరి నమ్మకాన్ని మరింత బలపరచాలని ఆమె తెలిపారు. ఈ గెలుపు మీకే కాకుండా పులివెందుల ప్రజలకు గర్వకారణంగా నిలిచిపోయింది అని ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రజల ఆశీస్సులతోనే విజయాన్ని సాధించగలిగానని, మీరు అందించిన ప్రోత్సాహం ఆశీర్వాదాలు నాకు మరింత బాధ్యతను పెంచాయ న్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని ఆమెకు తెలిపారు. అభివృ ద్ధి సాధనకై నిరంతరం కృషి చేస్తానని ఆమెకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీటెక్ రవి వ్యక్తిగత పిఏ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పోరు విజయవంతం

### యువజన, విద్యార్థి విభాగం నాయకులకు, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలుఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

శుక్రవారం మెడికల్ కాలేజీల వద్ద జరిగిన విద్యార్థి పోరు సూపర్ సక్సెస్అయిందని, మెడికల్ కళాశా లలను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ కూర్చోమని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. ముందుగా యువజన, విద్యార్థి విభాగ నాయకులకు, వైకాపా నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తేఎంతటి పోరాటానికైనా సిద్ధం అన్నారు.రైతులను ఆదుకో వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు. యూరియా అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నా రన్నారు.ఓజీ సినిమా టికెట్ పెంపు పై ఉన్న శ్రద్ధ రైతులపై ప్రభుత్వానికి లేదన్నారు. చీని, టమోటా, ఉల్లి రైతులు రేట్లు లేక ఇబ్బందులు పడుతున్నార న్నారు.అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు


### - పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయని, పాఠశాల మొత్తం పూలతో, మామిడి తోరణలతో, రంగురంగుల రంగోలీలతో అలంకరించబడిందని పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమకూరడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుందనీ, ఈ కార్యక్రమం ప్రత్యేక పూజతో ప్రారంభమైందని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించారు. చిన్నారులు భక్తి గీతాలు పాడగా, విద్యార్థులు వివిధ నృత్యాలు, నాటికలు, స్కిట్స్ ప్రదర్శించారు. ప్రతి ప్రదర్శనలోనూ దసరా పండుగలోని "ధర్మం చెడుపై గెలుస్తుంది" అనే స్ఫూర్తిదాయక సందేశం ప్రతిబింబించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగలో దాగి ఉన్న ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలను గుర్తుచేశారు. అలాగే విద్యార్థులు చదువులోనే కాకుండా, మంచి మనుషులుగా ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ నిర్వాహకులు వారికి బహుమతులను అందజేశారు. బహుమతులు స్వీకరించిన విద్యార్థులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని దసరా పండుగ యొక్క ఆనందాన్ని పంచుకున్నారు.

## పిసిసి డెలిగేట్ శ్రీనివాస్ రెడ్డి తో భేటీ అయిన రాష్ట్ర అధ్యక్షులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి తో శనివారం ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షు డు కొటపాటి లక్ష్మయ్య, కడప జిల్లా ఎన్ ఎస్ యు ఎల్ అధ్యక్షుడు మామిళ్ళ బాబు, అన్నమయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట సుబ్బ య్య,యూత్ కాంగ్రెస్ కడప సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల కాంగ్రెస్ పార్టీ విషయాల గురించి ఆయనతో చర్చించారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసే విధంగా చూడాలని ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ పులివెందుల నియోజకవర్గంలో రైతులు అందించిన పంటకు గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ఆయన అన్నారు.

## స్కోచ్ గోల్డెన్ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్: స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టుకు ప్రతిష్టాత్మక స్కోచ్ పురస్కారం ఢిల్లీలో అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్. శనివారం ఢిల్లీలోని ఇండియా హబీటాట్ సెంటర్ నందు ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డెన్ అవార్డును ఏపీఎస్పి డిసిఎల్ఎస్ ఈ సురేంద్ర నాయుడు తో కలిసి అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి మండలంలోని ఏ రంగంపేట, కందుల వారి పల్లి చిన్న రామాపురం గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మొదలైన స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 1600 గృహాలపై సౌర పలకలను ఏర్పాటు చేసినందుకు దేశంలోని ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డెన్ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం. ప్రధానమంత్రి సూర్య ఘార్ ముఫ్త్ బిజిలి యోజన పథకం, రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ తోడ్పాటుతో ఈ ప్రాజెక్టులో భాగంగా 1600 గృహాలపై 20.68 కోట్ల రూపాయల ఖర్చుతో సౌర పలకలను 45 రోజుల్లో పూర్తి ఉచితంగా ఏర్పాటు చేయడమైనది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 10.19 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10.49 కోట్లు 3396 కిలోవాట్ల ఇన్స్టాల్డ్ కెపాసిటీతో ఏర్పాటు కాబడిన ఈ సౌర పలకాలు ఒక సంవత్సరానికి 3.79 కోట్ల రూపాయల విలువ చేసే 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి. ఇది 1.92 లక్షల చెట్ల యొక్క కార్బన్ ఉద్గారాల తగ్గింపు సామర్థ్యాన్ని సమానమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు చంద్రగిరి ఎమ్మెల్యే పులపర్తి నాని, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్వర్ణ నారావారిపల్లి స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి, ఇతర జిల్లా అధికారులు అభినందనలు తెలియజేశారు.

## అరుంధతి కాలనీకి స్మశాన సరైన దారేది?

### మడుగు కాలువకు వంతెన లేకపోవడంతో ఇబ్బందులు



ప్రజాభూమి ప్రతినిది– సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం టీపీ కోట పంచాయతీకి చెందిన ఆది అరుంధతి కాలనీ వాసులు మృతదేహాలను స్మశానానికి తీసుకెళ్లాలంటే నాన ఇబ్బందులు పడుతున్నారు. స్మశానానికి సంబంధించి సరైన దారి సౌకర్యం లేకపోవడంతో పాటు మార్గ మధ్యలో మడుగు కాలువ వల్ల కాలనీ వాసులకు స్మశాన తిప్పలు తప్పడం లేదు. ఈ ఆది అరుంధతి కాలనీలో దాదాపు 40 కుటుంబాలు నివసిస్తున్నారు. తర తరాలుగా ఆది అరుంధతి కాలనీవాసులు నివసిస్తున్న చనిపోయిన మృతదేహాలను స్మశానానికి తీసుకెళ్లడానికి వారి ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది. చిన్నపాటి వర్షాలు పడ్డ స్మశాన దారికి అడ్డంగా మడుగు కాలువ పోతుండడంతో మృతదేహాలను స్మశానంలోకి చేర్చడానికి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుతం ఆది అరుంధతి వాడ కాలనీకి సంబంధించిన స్మశానానికి వెళ్లే దారికి ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగిపోవడంతో వెళ్లలేని దుస్థితి ఏర్పడుతుంది. పైగా మడుగు కాలువలో నీటి ప్రవాహ ఉధృతి అధికమైన పక్షంలో మృతదేహాలను కాలవలో దిగి అవతలి గట్టుకు చేరుకోవాలంటే కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పైగా ఎగువ ప్రాంతాల పొలాల నుంచి వరద నీరు మడుగు కాలువ ద్వారా గొడ్డేరులో కలుస్తుందని ఆది అరుంధతి వాడ కాలనీవాసులు చెప్తున్నారు. స్మశానానికి సరైన దారి సౌకర్యంతో పాటు మడుగు కాలవకు మినీ వంతెన నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా సంబంధిత అధికారులకు కాలనీవాసులు వినతులు సమర్పిస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదు. పైగా స్మశాన వాటిక లకు అవసరమైన దారి, నీటి సౌకర్యం,చెట్లు తొలగింపు వంటి పనులు చేయాలన్న ధ్యాస సంబంధిత అధికారులు లోపించడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఆది అరుంధతి వాడ స్మశాన సమస్యలపై ఇటీవల సత్యవేడు నియోజకవర్గ మైనార్టీ సెక్రటరీ చాన్ భాష పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు సమర్పించిన ప్రయోజనం లేకపోయిందన్నారు. దీనిపై స్పందించి మడుగు కాలువకు మినీ వంతెన నిర్మాణంతో పాటు సరైన దారి సౌకర్యం కల్పించాలని టీపీ కోట ఆది అరుంధతి కాలనీవాసులు కోరుతున్నారు.

## టవర్ లేకుండానే ఇకపై ఇంటర్నెట్ ఇస్రో నెక్స్ట్ లాంచ్ టార్గెట్ అదే



ప్రజాభూమిబ్యూరో – తిరుపతి మీరు కొండల్లో ఉన్న లోయల్లో ఉన్న మీ మొబైల్ ఫోన్ ఇక పని చేస్తుంది. సిగ్నల్స్ లేవు అనే బెడద అసలే ఉండదు. మీ ఇంటర్నెట్ హై స్పీడ్‌తో పరుగెడుతుంది. ఏదో ఓ నెట్‌వర్క్ కంపెనీకి యాడ్ కాదు, వచ్చే నెలలో శ్రీహరికోట నుంచి ఓ రాకెట్ ప్రయోగం ద్వారా ఇదంతా జరగనుంది. బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన ఎల్వీఎమ్-4 రాకెట్ ద్వారా అమెరికాలో తయారైన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సిద్ధమవుతోంది. శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండవ లాంచ్ ప్యాడ్ నుండి అక్టోబర్ నెల రెండవ వారంలో మరో భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రో శాస్త్రవేత్తలతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన సీఎంఎస్ 02 కమ్యూనికేషన్ ఉపగ్రహంను ఎల్‌వీఎం-3ఎం మార్క్-5 రాకెట్ ద్వారా ఈ సీఎంఎస్-02 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రెడీ అవుతున్నారు. ఎల్‌వీఎం-3ఎం మార్క్-5ను వచ్చేనెల రెండో వారంలో ఈ ప్రయోగం చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. షార్ లో రాకెట్ అనుసంధానం పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రయోగం ద్వారా 6,500 కిలోల బరువైన బ్లాక్-2 బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. ఈ నెలాఖరులోగా ఉప గ్రహం భారత్‌కు చేరుకోనుంది. ఈ ప్రయోగం ద్వారా స్మార్ట్ ఫోన్ కు ప్రత్యక్ష అనుసంధానం సులభతరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్ వినియోగదారులు భూమిపై ఉండే టవర్ల మీద ఆధార పడకుండా నేరుగా కాల్స్ చేసుకోవడానికి.. బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సీఎంఎస్-02 ఉపగ్రహం ద్వారా భారత దేశంలోని మారుమూల ప్రాంతాలకు కొండల్లో, కొనల్లో, దట్టమైన అడవి ప్రాంతాల్లో కూడా సరికొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఈ సీఎంఎస్ ఉపగ్రహం దోహదపడుతుంది. ఇప్పటికే కమ్యూనికేషన్ రంగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరి కోట నుండి ఎన్నో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను నింగికి పంపి ఘన విజయం సాధించారు. అయితే ఈ ప్రయోగం కమ్యూనికేషన్ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచే దిశలో ఇస్రో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించింది. సీఎం ఎస్-02 ఉపగ్రహాన్ని అక్టోబర్ 15వ తారీకు నుండి 19వ తారీఖు లోపల ఈ ఎల్వీఎమ్-03-5 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఈ రాకెట్ అనుసంధాన పనులను షార్ లోని వెహికిల్ అసెంబ్లింగ్ భవనంలో ముమ్మరంగా చేశారు. ఈ రాకెట్ ప్రయోగం గనుక విజయవంతం అయితే భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తృతంగా అందించేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. అయితే ఈ ఎల్‌వీఎం-3ఎం మార్క్-5 రాకెట్ ప్రయోగాన్ని అక్టోబర్ మాసంలో ఏ రోజున ప్రయోగించే తేదీని ఇస్రో శాస్త్రవేత్తలు ఖరారు చేయాల్సి ఉంది.

## రండి బాబు రండి..కోట బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎల్లవేళల కోట మండల ప్రజా సేవలో

- కోట మండలం ప్రజలు మీ ఇళ్లల్లో ఏ అవసరమైన బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అన్ని వేళల అందుబాటులో ఉంటారు
- వాటర్ క్యాన్లు వెయ్యాలా..! మీ ఇళ్లల్లో కూరగాయలు తేవాలా..! కోట బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ గజేందర్ కి ఒక ఫోన్ చేయండి
- మా బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు 24 గంటల్లో కోట మండల ప్రజలకు మా విద్యార్థులును మీకు సేవ చేయడానికి పంపిస్తాం
- ఎనీ టైం కోట బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ గజేందర్ ని సంప్రదించండి





ప్రజాభూమి ప్రతినిధి – కోట తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని మండల కాంప్లెక్స్ పరిధిలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు కూరగాయలు, వాటర్ క్యాన్లు, స్కూటీల పై మోసుకొస్తూ దర్శనమిస్తున్నారు. విద్యార్థులచే హాస్టల్ పనులు చేయించడమే కాకుండా మైనర్లు అయిన విద్యార్థుల చేత ద్విచక్ర వాహనాలను ఇచ్చి పనులు చేపించడం ఎంత వరకు సబబు అని పలువురు విమర్శలు చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే బజారులలో బీసీ హాస్టల్ మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాల పై అతి వేగంతో వెళ్తున్నారని వారికి ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని కొంత మంది ప్రజలు వాపోతున్నారు. శనివారం ఉదయం ద్విచక్ర వాహనం పై వాటర్ క్యాన్లు తెస్తున్న విద్యార్థులను విలేఖరి తమ సెల్ ఫోన్ లో ఫోటో చిత్రీకరించి ఈ విషయం పై బీసీ సంక్షేమ వసతి గృహం వార్డెన్ గజేంద్ర ను చరవాణి ద్వారా వివరణ కోరగా హాస్టల్ విద్యార్థులు వాటర్ క్యాన్లు తెస్తే నాకేం సంబంధం, హాస్టల్లో పని వారు పని చేపించుకుంటున్నారని వర్కర్స్ విద్యార్థులచే పని చేయించుకుంటే వార్డెన్ గా నాకేం సంబంధం అని విలేకరితో వాగ్దానానికి దిగారు. అదేవిధంగా శ్యామసుందరపురం కాలనీకి చెందిన కొంత మంది విద్యార్థులను తమ హాస్టల్లో చదువుతున్నట్లు రికార్డులో నమోదు చేసి ఆన్లైన్ చేసి స్వయంగా హాస్టల్స్ సిబ్బంది, విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయం 6 గంటలకు విద్యార్థుల ఇంటి వద్దకు చేరుకొని విద్యార్థుల బయోమెట్రిక్ తంబ్ ను వేయించుకొని వెళుతుండటం గమనార్హం. ఈ విషయం పై కూడా తమకేమీ తెలియదని అసలు విద్యార్థుల బయోమెట్రిక్ విద్యార్థుల ఇంటి వద్ద మా సిబ్బంది వేపించుకుంటున్నట్లు సమాచారం అసలు తమకి తెలియనే తెలియదని వివరణ అడిగిన విలేకరితో వార్డెన్ గజేంద్ర రుసరుసలాడారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు, కోట మండల ప్రజలు కోరుతున్నారు...

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదానం

### – రక్తదాతలకు సర్టిఫికెట్లు మంజూరు జల్లి మధుసూదన్



ప్రజా భూమిప్రతినిధి – చంద్రగిరి తిరుపతి జిల్లా చంద్రగిరి మండల కేంద్రంలోని ఢిల్లీ ఫంక్షన్ హాల్ నందు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మునిరాజా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ రక్తదాతలకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించబడాలి అని తెలిపారు. రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయి. ఇలాంటి శ్రేయోభిలాషి కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనీయులు అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు జరుగాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్ ,ముని గంగిరెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## వారాహి విద్యా వికాస్ పాఠశాలలో మాస్టర్ చెఫ్ కాంపిటీషన్

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు ఆర్సి ఇంచార్జి



ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం స్థానిక వరద నగర్ లో ఉన్న వారాహి విద్యా వికాస్ పాఠశాలలో నిర్వహించిన మాస్టర్ చెఫ్ కాంపిటీషన్ కి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ పిల్లలచే తయారు చేయబడిన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు పరిశీలించి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత మోనిష్, చైర్మన్ గుణవతి, పాఠశాల ప్రిన్సిపల్ కె.చంద్రశేఖర్, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఆహారాన్ని ప్రధాన ఇతివృత్తంగా చేసుకొని నిర్వహించే ఒక పండుగ ఇది ఈ వేడుక ద్వారా పిల్లల్లో ఉత్సాహాన్ని పెంచడం ఆట పాటలు లాగే ఇలాంటివి కూడా పిల్లలకి అవసరమని అన్నారు. తద్వారా ముఖ్యంగా తల్లికి సహాయపడే పనులు చేస్తారని పిల్లలకు ఇలాంటి ప్రోత్సాహం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు శ్రీ కడివేటి చంద్రశేఖర్, బడి అంటేనే చదవటం రాయటం కాదని జంక్ ఫుడ్ తో పోషకాలు ఉన్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యత తెలిపే ఈ కార్యక్రమం నిర్వహించడం పై హర్షం వ్యక్తం చేశారు...

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానమునకు మైకు సెట్టు వితరణ



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మారంసెట్టి శారద కుటుంబ సభ్యులు మారంసెట్టి సాయి కళ్యాణ చక్రవర్తి, సురేఖ, జ్ఞాపిక, చార్విలు 13 వేల రూపాయల విలువ చేసే మైకు సెట్టును సంస్థ ప్రతి నిధులు హేమంత్ శర్మ, విక్రమ్ వర్ధన్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులు సులభాదేవి అమలాంబా సమేత పరి పూర్ణానంద స్వామి, శకుంతలకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ..దాతల దాతృత్వంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. దాతలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర భజన సమాజం వారు భజనలు చేశారు. విచ్చేసిన భక్తులకు ప్రసాదవితరణ చేశారు. కార్యక్రమంలో దీవి సమర్థ్, గురువులు వెంకటసుబ్బయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



ప్రజాభూమిప్రతినిధి – వాకాడు తిరుపతి జిల్లా వాకాడు మండలంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెల మూడో శనివారం కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఎంపీడీవో తో పాటు మండల అధికారులు కార్యాలయ సిబ్బంది కలిసి కార్యాలయం పరిధిలో ఉండేటటువంటి అపరిశుభ్రత మొత్తం శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది.స్థానిక ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ నందు స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శాలువ తో వారిని సన్మానించారు, ఎంపీడీవో మాట్లాడుతూ వారిని ఫస్ట్ లైన్ ఆఫ్ క్లీన్లినెస్ గా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ నజీం అలీ, ఏఈ.పి.ఆర్ కిరణ్,ఎస్సీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు పేట బ్రదర్స్



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యత అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా ఈ రోజు మూడవ శనివారం అయినందున తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీ సచివాలయం నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, దినేష్,గంధం.శ్రీను, నవీన్, మనీ, కల్లిపూడి.వెంకటేష్, ముని చంద్ర, భాను ప్రకాష్, చంబేటి జానీ పాల్గొన్నారు...

## వర్ష దోమల ఉధృతి – మందు పిచికారీ చర్యలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు తిరుచానూరు గ్రామంలో రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల కాలువలు, నిల్వ నీళ్లలో దోమల పెరుగుదల ఎక్కువైంది. దీంతో గ్రామ ప్రజలు భయంబ్రాంతులకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్థానిక అధికారులు, పంచాయతీ సిబ్బంది కలిసి దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలో ప్రధాన వీధులు, కాలువలు, నీటి నిల్వ ప్రదేశాల్లో ప్రత్యేకంగా దోమల మందు పిచికారీ నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా శుభ్రత పాటించాలని సూచించారు...

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించిన నెల్లూరు పోలీసులు






ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు టౌన్

ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు వృక్ష సంపద పెంచడం ద్వారా హరిత పర్యావరణాన్ని ప్రోత్సాహించడం. అనే అంశం పై జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్, ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.అడ్మిన్ సి.హెచ్ సౌజన్య ఆద్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం నందు మొక్కలు నాటి, జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం వేసి అందరితో ప్రతిజ్ఞ చేయించినారు. జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్స్, పోలీస్ కార్యాలయాల నందు సుమారు 500 పైగా మొక్కలు నాటి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఎస్ఎ.ఎస్ఎ ప్రతిజ్ఞ చేయించారు.బ్భావి తరాల వారికి మనం అందించే ఆస్తే ఈ గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం, తద్వారా కరువు కాటకాలు దూరం. ప్రపంచ వ్యాప్తంగా అడవులను పెంచడం వలన కరువు కాటకాలు రాకుండా ప్రపంచం మనుగడతో పాటు, ప్రకృతి వైపరీత్యాలను నుండి కాపాడుకోగలము. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉంది. ప్రతి ఒక్కరూ కనీసం పది మొక్కలను నాటాలని పిలుపు నిచ్చారు. అడిషనల్ యస్.పి.తో పాటుగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ మొక్కలను నాటి మొక్కల సంరక్షణ కొరకు బాధ్యతలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా స్టేషన్ లలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి. అడ్మిన్, సిహెచ్.సౌజన్య ఏఆర్.డిఎస్పి చంద్రమోహన్, ఎస్ బి -2, సీఐ.శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ. వెల్ఫేర్ రాజారావు, ఆర్ఐ. ఎంటి హరిబాబు, దర్గామిట్ట సీఐ. రోశయ్య, ఆర్.ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

# పారిశుధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలి : కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమి - తిరుపతి నగరం

పారిశుద్ధ్యం పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హిసేవ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా మూడవ శనివారం హెూమ్ కంపోస్టింగ్ పై మెప్మా కార్యాలయంలో ఆర్.పి.లకు అవగాహన కల్పించి ఎరువులు, మొక్కలను కమిషనర్ ఎన్.మౌర్య పంపిణీ చేశారు. గొల్లవానిగుంట వద్దనున్న తొండమాన్ చక్రవర్తి మార్గంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక సంఘం డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా రెండు వారాల పాటు పారిశుద్ధ్యం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. 5వేల మొక్కలు పంపిణీ చేస్తున్నామని, వాటినిన్నటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. అన్ని మొక్కలకు జియో టాగింగ్ చేస్తామని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధానం, హెూమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రాణాలకు ముప్పుగా మారుతున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రించి తిరుపతిని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా మార్చేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. డిగ్రెడబుల్ కవర్లలోనే మీకు సేంద్రీయ ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు. శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పచ్చదనం - పరిశుభ్రత పై చేస్తున్న ప్రచారం గొప్పగా ఉందన్నారు. ఆధునిక కాలంలో అన్ని కాలుష్యం అయ్యి, అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పచ్చదనం పెంచేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలకు పెను ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ నడుబిగించి ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెరటి మొక్కలు అయిన వంకాయ, మిరప, టమోటో వంటి మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు...




# తిరుమల శ్రీవారి పరాకామని కుంభకోణాన్ని మరోసారి వెలుగులోకి తీసుకువచ్చిన టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి..

- సాక్షాధారాలతో మీడియాకు వివరణ
- టిటిడి మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఈఓ ధర్మారెడ్డి మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పరాకామని కుంబకోణంలో భాగస్వాములు
- దేవుడి సొమ్మును పప్పు బెల్లల్లా పంచుకొన్నారు
- శ్రీవారి పరకామణి కుంభకోణం కేసును సిబిసి ఐడి విచారణ చేపట్టింది

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం



2023 సంవత్సరంలో జరిగిన తిరుమల శ్రీవారి పరకమాని కుంభకోణాన్ని సాక్ష్యా ధరలతో తిరుపతి ప్రెస్ క్లబ్ జరిగిన మీడియా సమావేశంలో సాక్షాదారాలతో సహా తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో బయటపెట్టారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..టీటీడీ అధికారి రవికుమార్ పరకమనిలో ప్రతి రోజు లక్షలాది రూపాయలు విలువయిన డాలర్స్ దొంగలించి తిరుపతి చెన్నై తదితర ప్రాంతాలలో కోట్లాది రూపాయల ఆస్తులను కొనుగోలు చేశాడన్నారు. ఈ రవి కుమార్ వ్యవహారంలో అప్పటి టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఈఓ ధర్మ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రమేయం ఉందని పేర్కొన్నారు. టిటిడి విజిలెన్స్ అధికారులు రవికుమార్ డాలర్స్ దొంగతనం చేశాడని పట్టుకోవడం జరిగింది. ఈ వ్యవహారం బయట రావడంతో రవికుమార్ తో మధ్యస్థం చేసి అతని ఆస్తులలో తక్కువ విలువ చేసే వాటిని శ్రీవారికి రాసిస్తూ, ఎక్కువ విలువయిన ఆస్తులను పై ముగ్గురు వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అతను ప్రతి రోజూ పరాకామనిలో దొంగలించే వీడియోలను సైతం అధికారులు డిలీట్ చేశారన్నారు. పోలీస్ పెద్దల ఒత్తిడితో గుట్టు చప్పుడు కాకుండా ఈ కేసు ను లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్నారు. హైకోర్టు ఆదేశాలతో ఈ కేసును తిరిగి సిబి సిఐడి విచారణ ప్రారంభించింది అన్నారు. తిరుమలలో భక్తులు మరిచిపోయి వెళ్లిపోయిన వస్తువులు నగదు, ఆభరణాలు, సెల్ఫోన్లు, చార్జర్లు, వాచీలు ఇతర విలువైన వస్తువులను కూడా అప్పటి అధికారులు శ్రీవారి హుండీకి సమర్పించకుండా గుట్టు చప్పుడు కాకుండా పంచుకున్నారని వివరించారు. ఈ కేసును వీలైనంత త్వరగా దర్యాప్తు చేసి అసలు దోషులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు...

# ముందుగానే తొంగి చూసిన దసరా ఉత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం





తిరుపతి స్థానిక టీ ఎస్ ఎన్ పురం లోని శ్రీ చైతన్య పాఠశాలలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బాలబాలికలు నవ దుర్గలుగా, కనకదుర్గగా వేషధారణతో విచ్చేసి దసరా ఉత్సవ సంబరాలలో నృత్య గీతాలతో సందడి చేశారు. మహిషాసుర మర్థిని ఘట్టాన్ని ప్రదర్శించి విద్యార్థులను సభికులను ఆనందింపజేశారు. బొమ్మల కొలువును తీర్చి బాల బాలికలు ఆనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ దసరా పండుగ స్త్రీ శక్తికి నిదర్శనమని దసరా పది రోజుల పాటు దుర్గమ్మ తొమ్మిది రూపాలలో దర్శనమిస్తూ పదో నాడు విజయదుర్గగా భక్తులను కటాక్షిస్తారు. ప్రపంచదేశాలు చాలా పితృస్వామ్య దేశాలే కాని కేవలం భారతదేశం మాతృ స్వామి దేశంగా ప్రపంచం చేత కీర్తింప బడుతుందన్నారు. దసర పండుగ గాని ,దీపావళి పండుగ గాని వరలక్ష్మి వ్రతం ఇలా అనేక పండుగలకు స్త్రీ మూర్తినే ప్రధానంగా పూజిస్తాము. అలాగే మనం మన దేశాన్ని భరతమాత అని, మనం మాట్లాడే భాషను మాతృభాష అని ఇలా మన దేశానికి స్త్రీ మూర్తి ఆధారంగా మన సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయన్నారు. మహా మంత్రం అయిన గాయత్రి మంత్రానికి ఒక శ్రీ మూర్తి ఆధారం. శక్తికి జ్ఞానానికి సంపదకు కూడా స్త్రీ మూర్తులే మూలధారమని అన్నారు. కాబట్టి సమాజంలో సగభాగమైన స్త్రీ మూర్తిని ఇంట బయట కూడా ఆదరించాలి, అభిమానించాలి, కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు. విద్యార్థులందరికీ ఇష్టమైన పండుగలలో దసరా ఒకటి అని , దసరా ఉత్సవ సమయంలో పది రోజులపాటు సెలవులు ఉంటాయి కాబట్టి విద్యార్థులంతా ప్రముఖ దేవాలయాలను దర్శించుకుంటూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆర్ ఐ డాక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ పండుగను ముందుగానే మన ఆవరణానికి తీసుకొచ్చిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఇలాంటి పండుగ రోజుల్లోనైనా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ధృడ సంకల్పానికి రావాలని విద్యార్థులంతా భక్తి భావంతో దుర్గాదేవిని ప్రార్థించి ఆమె కృపా కటాక్ష వీక్షణాలకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులందరికీ శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ సుధా నాయర్, డీన్ రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## రేషన్ షాప్ డీలర్లతో తహసీల్దార్ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు తహసీల్దార్ వారి కార్యాలయము నందు వాకాడు తహసీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ మరియు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో మండలం లోని అందరూ రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డీలర్లు అందరూ అక్టోబర్ నెలకు సంబంధించి రేషన్ సరుకులు డిస్ట్రిబ్యూషన్ కి సంబంధించి ఏటువంటి అలసత్వం చూపకుండా సకాలములో కార్డు హెూల్డర్స్ కి కేటాయించబడిన అన్ని స్మార్ట్ రైస్ కార్డులు డీలర్లు, వీఆర్వోలు సమన్వయంతో పర్యవేక్షించి లబ్ధిదారులకి అందజేయాలి స్మార్ట్ రైస్ కార్డులు ఇంకను రాని కార్డు హెూల్డర్స్ జాబితా రేషన్ షాపు వారీగా తయారుచేసి తహసీల్దార్ వారికి అందజేయాలి అని తెలియాజేశారు. రేషన్ డీలర్లుకి సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యల గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరూ రేషన్ షాప్ డీలర్స్ పాల్గొన్నారు...

## అవార్డు గ్రహీతలకు పూర్వ విద్యార్థుల సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో పని చేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాల సుబ్రహ్మణ్యంను, వరదయ్య పాలెం మండలం ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లతాకు 1987-88 పదవ తరగతి పూర్వ విద్యార్థులు జడ్.పి. బాలురు ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ..తాము చదువుకున్న పాఠశాలలో తమ పదవ తరగతి పూర్వ విద్యార్థి మిత్రులు సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో మరింత బాధ్యతతో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డి.శివ, విజయ్ కుమార్, ప్రదీప్, హరీష్, నాగ శేషు, రాజశేఖర్, బాల, ప్రసాద్ స్వామి, మధు, యాసిన్, శ్రీవత్సవ్ శ్రీధర్ . వెంకటకృష్ణ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు...

## ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసిన తుడా చైర్మన్



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం

తిరుపతి జిల్లా ఎస్పీగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన ఎల్ సుబ్బరాయుడు ని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ మరల తిరుపతి జిల్లాకి ఎస్పిగా సుబ్బరాయుడు రావడం సంతోషకరమైన విషయాన్ని ఆయన పర్యవేక్షణలో తిరుపతి జిల్లాలో పోలీస్ శాఖ ఉన్నతంగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు.

## సమానత్వం కోసం సమరశీల పోరాటాలు - ఐద్వా



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

సమాజంలో నేటికీ స్త్రీ సమానత్వానికి నోచుకోలేదనీ పురుషాధిపత్య భావజాలం అసమానతలు పెంచుతూనే ఉందనీ దానికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలు నిర్మించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలత పిలుపు నిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం ఐద్వా శ్రీకాళహస్తి ప్రాంతీయ మహా సభను నిర్వహించారు. సాయిలత మాట్లాడుతూ..ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యంగా ఐద్వా పని చేస్తుందని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం మహిళలు ఇంటి నుంచి బయటకు రాలేని కాలంలో సామాజిక సమస్యలు, మూఢ విశ్వాసాలు, సనాతన సాంప్రదాయాలకు వ్యతిరేకంగా అనేకమంది మహిళా నేతలు విరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు. బాల్య వివాహాలు, వరకట్న దురాచారం, మహిళల పై జరుగుతున్న హింస దాడులు అరికట్టాలనీ, విద్య ఉద్యోగ, రాజకీయాల్లో మహిళలకు సమాన అవకాశాలు దక్కే వరకు పోరాటాలు సాగించాలని సూచించారు. ఐద్వా నూతన కమిటీ, ఐద్వా శ్రీకాళహస్తి ప్రాంతీయ నూతన కమిటీని శనివారం ఎన్నికున్నారు. అధ్యక్షులుగా రాధమ్మ, కార్యదర్శిగా లతా రెడ్డి, ఉపాధ్యక్షులుగా కమలమ్మ, సహాయ కార్యదర్శిగా కేశవమ్మ, సభ్యులుగా ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

## తిరుపతి నగర టాక్సీ డ్రైవర్స్‌తో అవగాహన సమావేశం



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిక్రైమ్

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నిమిత్తం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో పనిచేస్తున్న టాక్సీ డ్రైవర్స్‌తో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టాక్సీ డ్రైవర్స్‌ను ఉద్దేశించి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి, ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం, వెస్ట్ డీఎస్పీ ప్రసాద్, సీఐ శ్రీనివాసులు (ఈస్ట్), సీఐ ఎ.సంజీవ్‌కుమార్, సీఐ భాస్కర్ నాయిక్, సీఐ సుబ్బారామిరెడ్డి, ఎంవిఐ, రైల్వే సీఐ ఆశీర్వాదం, విజిలెన్స్ ఏవీఎస్ఓ, ఎస్ఐలు ట్రాఫిక్ మరియు ఈస్ట్ తదితర అధికారులు విష్ణు నివాసంలో జరిగిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ పొలిస్ అధికారులు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలకు బ్రహ్మోత్సవాల సమయంలో దేశ విదేశాల నుండి లక్షలాది భక్తులు వచ్చే దృష్ట్యా, టాక్సీ డ్రైవర్స్ అందరూ భక్తులను మర్యాదపూర్వకంగా, నిజాయితీగా వ్యవహరించాలని, అధిక డబ్బులు వసూలు చేయరాదని, అనుచిత ప్రవర్తన చేయరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని అధికారులు సూచించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 21, సెప్టెంబర్ 2025

# వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- చిన్నపిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకండి
- వానల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలు భేష్
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్త తీసుకోండి : చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయనీ.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానల తీవ్రతను ముందుగానే పసిగట్టిన అధికారులు



అందుకు అనుగుణంగా తీసుకున్న చర్యలు భేషుగ్గా ఉన్నాయన్నారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురవడం శుభపరిణామమన్నారు. మరీ ముఖ్యంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలతో పరిస్థితిని ముందు చూపుతో గుర్తించిన అధికారులు, అప్రమత్తతో వ్యవహరించి తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. ఇకపోతే వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యానికి పెద్దపెట్టవేసి, గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.

## టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



హైదరాబాద్ కు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శనివారం రూ.1.10 లక్షలు విలువైన బిగాస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట ఏఈవో మోహన్ రాజుకు ఆ సంస్థ ఆర్ఎస్ఎం కె.రామారావు స్కూటర్ తాళాలు అందించారు.

## వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం

ప్రజాభూమిప్రతినిధి – అప్పలాయగుంట





తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అప్పలాయగుంట గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి తిరుమల దేవస్థానం కు చెందిన ఆలయమైన శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తమిళ పెరటాసి మొదటి శనివారం సాయంత్రం శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి వైభవంగా గ్రామోత్సవం జరిగింది. శనివారం సాయంత్రం శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారిని అలంకార మండపంలో బంగారు తిరుచ్చి వాహనానంపై అధిరోహించి అనంతరం స్వామి అమ్మవార్ల కు నైవేద్యం సమర్పించిన తరువాత వివిధ రకాలుగా హారతులు ఇచ్చారు అనంతరం అప్పలాయగుంట గ్రామంలో వైభవంగా స్వామివారి గ్రామోత్సవం జరిగినది గ్రామంలో ప్రతి ఇంటి వద్ద మహిళలు కర్పూర హారతులు ఇచ్చి తన మొక్కును తీర్చుకున్నారు.

## ముక్కంటి సేవలో కేరళ హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం కేరళ హైకోర్టు జడ్జి జస్టిస్ బసంత్ బాలాజీ కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి విచ్చేశారు. ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికి అంతరాలయ దర్శనం, వేదాశీర్వచనం నిర్వహించారు. ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీ ఆర్ఓ రవి, స్థానిక కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నామాలకాలువపై వెలిసిన శ్రీవారికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమిప్రతినిధి – రామచంద్రపురం





పెరటాసి మాసం పురస్కరించుకొని రామచంద్రాపురం మండలంలోని నామాల కాలువ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని నెన్నూరు నడవలూరు గ్రామాల మధ్య ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పెరటాసి మాసం సందర్భంగా గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామి వారికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి స్వామి వారికి ఇష్టమైన ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న జమ్ముకాశ్మీర్ శారదా శార్వగ్య పీఠాధిపతి




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

జమ్ముకాశ్మీర్ శారదా శార్వగ్య పీఠాధిపతి శ్రీ జగద్గురు అనంత్ శ్రీ స్వామి అమృతానంద దేవ్ తీర్థ్ జీ మహారాజ్ శనివారం శిష్యబృందంతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి రాహు కేతు పూజ, అంతరాలయ దర్శనం, వేదాశీర్వచనం ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపిన 104 అంబులెన్స్ సేవలు

ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం

నాగలాపురం మండలంలో అత్యవసర వైద్య సేవలకు 104 అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పిహెచ్సి వైద్యాధికారి అరుణ్ కిషోర్ అన్నారు. మండలంలోని సురుటుపల్లిలో శనివారం జరిగిన ఆరోగ్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ...ఈ సేవలు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయని తెలిపారు. అంబులెన్స్‌లో 86 రకాల మందులు అందుబాటులో ఉందన్నారు. ప్రజలు 104 వాహనంలో వైద్య సిబ్బంది సేవల పట్ల సంతోషం, విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామానికి 104 వాహనం వెళ్లి షెడ్యూలు ప్రకారం క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామని వైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. ప్రజలు 104 వాహనం లోని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో ల్యాబ్ టెక్నీషియన్ కూడా నియమించబడుతున్నారని తెలిపారు. దీంతో రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు వంటి ప్రాథమిక టెస్టులు తక్షణమే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ లు ఆలేఖ్య, మేఘల మరియు 104 సిబ్బందులు, ఆషా వర్కర్స్ పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి ఆస్పత్రి రోడ్డుపై గుంతల దుస్థితి...

- వర్షం వస్తే నిలువ నీరు దుర్గంధం ప్రజల నరకయాతన
- కాలేజీ విద్యార్థులు, రోగుల తీవ్ర వేదన
- వాహనదారులకు ప్రతిరోజూ ప్రమాదకర ప్రయాణం
- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం









ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణం నుంచి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ వైపు వెళ్లే దారి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ సర్కిల్ వద్ద రోడ్డుదుస్థితి మరింత భయానకంగా మారింది. ఎన్నాళ్ళుగానో మరమ్మతులు జరగకపోవడంతో రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోయింది. వర్షం పడగానే ఈ గుంతల్లో నిలువ నీరు చేరి దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు దుస్థితి గురించి గత వారం ప్రజాభూమిలో వార్త రాసినా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు కురుస్తున్న వర్షాల కారణంగా సమస్య మరింత తీవ్రంగా మారింది. స్థానికులు, విద్యార్థులు మరింత ఆందోళనతో వారి డిమాండ్లను మళ్లీ వెలుగులోకి తెస్తున్నారు.

**దోమలు ... దుర్గంధం**

ఈ నిల్వ నీటి కారణంగా గుంతల్లో దోమలు, పురుగులు విస్తరిస్తున్నాయి. దాంతో పక్కన నడవడం కూడా కష్టంగా మారింది. స్థానికులు చెబుతున్నదేమిటంటే, వర్షం తర్వాత రోడ్డుపై గుంతల దుర్గంధాన్ని తట్టుకోలేక పరిస్థితి అసహ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాహనదారులకు ప్రమాదం**

ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడంతో డ్రైవర్స్ ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు ప్రతిరోజూ ఈ మార్గాన ప్రయాణించాల్సి రావడంతో పెద్ద కష్టాలు ఎదుర్కొంటున్నారు.

**విద్యార్థులు ...రోగుల వేదన**

ఆస్పత్రి, కాలేజీలు ఈ రోడ్డు మాత్రమే ఆధారపడి ఉండటంతో విద్యార్థులు, రోగులు, సాధారణ ప్రజలు రోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని వారు వాపోతున్నారు.

**మున్సిపల్ కమిషనర్ వివరణ ఇలా...**

ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ అడగగా ఆర్ అండ్ బి అధికారులు చూసుకుంటారు అని సమాధానం ఇచ్చారు. దీనిపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎప్పటివరకు బాధ్యత తప్పించుకుంటారు మా ఇబ్బందులను ఎవరు తొలగిస్తారు? అని ప్రశ్నిస్తున్నారు.

**ఇంకనైనా స్పందించండి...**

ప్రజలు కోరుకుంటున్నదేమిటంటే కనీసం ఇప్పుడు అధికారులు మేల్కొని తక్షణమే రహదారిని మరమ్మతు చేసి గుంతలు భర్తీ చేయాలని. ఇంతకాలం నిర్లక్ష్యం చేసి ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టారని, ఇక ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# హత్యాయత్నం కేసులో ఒకరు- గంజాయి కేసులో మరొకరు అరెస్ట్

- ద్విచక్ర వాహనం, 1.5 కిలోల గంజాయి స్వాధీనం
- సత్యవేడులో ఎటువంటి రౌడీయిజానికి తావు లేదు




ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



హత్యాయత్నం కేసుకు సంబంధించి తిరుపతి జిల్లా సత్యవేడు హరిజనవాడకు చెందిన నిందితుడు సైమన్(25)ను స్థానిక పోలీసులు శనివారం అరెస్టు చేయగా, గంజాయి కేసులో సత్యవేడు పట్టణం దలవాయి అగ్రహారంకు చెందిన నిందితుడు శ్రీధర్ (34) ను శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుడు శ్రీధర్ నుంచి ఒకటిన్నర కిలోల గంజాయి, హీరో స్పెండర్ ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో గంజాయి కేసుకు సంబంధించిన నిందితుడు శ్రీధర్ను శుక్రవారమే కోర్టుకు హాజరు పరిచి రిమాండ్కు పంపారు. ఈ నేపథ్యంలో హత్యాయత్నం కేసుకు సంబంధించిన నిందితుడిని శనివారం సర్కిల్ కార్యాలయంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఐ మురళినాయుడు మాట్లాడుతూ జూలై 15వ తేదీన శ్రీసిటీ కంపెనీలో పని ముగించుకుని రాత్రివేళ ఆటోలో వారి గమ్యస్థానాలకు వస్తున్నారు. ఈ క్రమంలో సత్యవేడు శ్రీకాళహస్తి బస్టాప్ సమీపంలో సీమాన్ తన ద్విచక్ర వాహనంలో వచ్చి ఆటోకు అడ్డంగా నిలిపి గందరగోళం సృష్టించి ఆటోలో ఉన్న వారితో గొడవకు దిగారన్నారు. ఈ నేపథ్యంలో తోపులాట కూడా చోటు చేసుకుందన్నారు. నాతోనే గొడవ ఒక దిగుతారా అంటూ సీమాన్ ఆటో వారితో గర్జించారన్నారు. దీంతో కొన్ని రోజుల్లోనే ఒక పథకం ప్రకారం సీమాన్, ఆయన అన్న లారెన్స్ ఇంకా కొందరు కలిసి రాత్రి వేళ సత్యవేడు స్టేట్ బ్యాంకు వద్ద కాపు కాచి ఆటోలో ఇంటికి వెళ్తున్న వారిని ఆపి గొడవకు దిగారన్నారు. పైగా సీమాన్ ఆయన అన్న లారెన్స్ కలిసి ఆటోలో ఉన్న వారిపై కట్టెలతో తలపై చాతిపై కొట్టి రక్త గాయం పరిచారన్నారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసుగా నమోదు చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో శనివా రం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిందితుడు సీమాన్ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మరొక నిందితుడ్ని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. వీరిద్దరిపై తడ, తమిళనాడు పోలీస్ స్టేషన్లో పలు కేసులో నమోదైనట్టు వివరించారు. గంజాయి కేసుకు సంబంధించి తమిళనాడు ఫాదర్వేడు మాదా కోయిల్ వీధిలో ప్రస్తుతం నివసిస్తున్న నిందితుడు శ్రీధర్ను శుక్రవారం మాదర్పాకం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి తో పాటు పట్టుకోవడం జరిగింది అన్నారు. నిందితుడి నుంచి 20,000 విలువచేసే ఒకటిన్నర కిలోల గంజాయి, 50వేల రూపాయలు విలువచేసే హీరో స్పెండర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు శ్రీధర్ పైన కూడా తమిళనాడు ఆరిని పోలీస్ స్టేషన్లో హత్య కేసు నమోదు అయినట్టు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాయుడు వివరించారు. నిందితుడు శ్రీధర్ను శుక్రవారంమే కోర్టులో హాజరు పరిచి రిమాండ్కి తరలించామన్నారు. హత్యాయ త్నం కేసుకు సంబంధించి నిందితుడు సీమాను కోర్టులో హాజరపరిచి రిమాండ్కు పంపుతామన్నా రు. ఈ సమావేశంలో ఎస్ఐ రామస్వామి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గదర్శలను, బంగారు కుటుంబాలను గుర్తించాలి సిపిఓ శ్రీనివాస్

ప్రజాభూమిబ్యూరో – చిత్తూరు

మార్గదర్శులను, బంగారు కుటుంబాలను గుర్తించాలి అని సిపిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం జడ్పీ కార్యాలయంలోని ఎన్టిఆర్ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర–పి4 పై జిల్లా స్ధాయి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఓ మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్ షిప్ బాగస్వామ్యంగా, సమాజంలోని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను (బంగారు కుటుంబాలు) సహాయం చేయగలిగిన స్ధాయిలో ఉన్న కుటుంబాలతో (మార్గదర్శులతో) అనుసంధానించి ఆయా పేద కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించి వారిని పేదరికం నుండి పైకి తీసుకు వచ్చేలా ప్రోతసహించే కార్యక్రమమే పి4. ఈ జిల్లా స్ధాయి కార్యక్రమానికి ప్రతి మండలం/మనిసిపాలిటీ నుండి 10 మంది చొప్పున జివిస్డబ్ల్యూఎస్ సిబ్బంది, అలాగే 5 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్స్ ని ఎంపిక చేసి వారికి ఎపిఎస్డిపిఎస్ సిబ్బంది (విజయవాడ) వారి ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి డిఇ,ఎస్ఓ (సిపిఓ) వారి సిబ్బంది, అందరు డివిఎపి / సివిఎపి యూనిట్ సిబ్బంది అలాగే నియోజకవర్గ ప్రత్యేక అధికారులు అయిన జెడ్పి సిఇఓ, పిడి, డ్వామా, డిపిఓ, జివిఎమ్ డిఐసి , సిపిఓ తదితరులు హాజరయ్యారు.




## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత డిఆర్డిఏ పిడి శ్రీదేవి

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు జిల్లా సమాఖ్య ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల శుభ్రత లో పాల్గొని పచ్చదనముతో నిండిన ఆంధ్రప్రదేశ్ దిశగా కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం తో పాటు కలుషితం కానీ నీటిని అందించాలంటే మొక్కలు నాటడంతోపాటు భూగర్భ జలాల పెంపుకు అందరూ పాటుపడాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని దీనిని ప్రతి ఒక్కరు గుర్తించి ఈ దిశగా తమ వంతు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవికుమార్, ఏపీఎంలు హేమ పలువురు జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



# కోట మండలంలో యథేచ్ఛగా నకిలీ సిగరెట్ల విక్రయాలు

## - తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు దృష్టి సారించాలి

- కోట పట్టణం కేంద్రంగా కోట్లల్లో నకిలీ సిగరెట్ల వ్యాపారం
- నకిలీది కూడా అసలు రేటుకు అమ్ముతున్న కోటలోని తిరుమల జనరల్ స్టోర్స్
- శనివారం అసలు రేటుకే నకిలీవి అమ్మడంతో ఖంగుతిన్న కొనుగోలుదారుడు
- ఏది అసలో..ఏది నకిలీనో తెలుసుకోలేనంతగా మార్కెట్లో నకిలీ సిగరెట్లు
- బ్రాండెడ్‌కు ఏమాత్రం పోనీ విధంగా తయారీ జోరుగా నకిలీ సిగరెట్ల వ్యాపారం
- పొగరాయుళ్ళ వీక్ నెస్సే..వీళ్ళ బిజినెస్ ఇదే వ్యాపార సూత్రంగా అమ్మకాలు
- ఎన్నో అనర్థాలు..ఆర్థికంగా.. ఆరోగ్యపరంగా నష్టపోతున్న పొగరాయుళ్ళు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

అసలు సిగరెట్లు తాగడమే హానికరం ఐతే..కల్తీకి కాదేది అనర్థం అన్న చందాన అసలేదో నకలేదో కనుక్కోలేనంతగా కనికట్టు చేసేలా వ్యసనపరులే మోసపోయేంతలా కోట మండలంలో నకిలీ సిగరెట్ల విక్రయాల దందా నడుస్తోంది. ముఖ్యంగా కోట పట్టణంలో నకిలీ సిగరెట్ల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కంపెనీ బ్రాండ్లను తలపించేలా..ఎవరూ గుర్తించలేనంతగా..అచ్చు గుద్దినట్టు ప్యాకింగ్ ఉండడంతో.. వినియోగదారులు రోజూ మోసపోతున్నారు. ఇతర జిల్లాల నుండి దిగుమతి చేసుకుని కోట మండలంలోని దాదాపుగా అన్నీ గ్రామాల్లోని దుకాణాల్లో వీటిని విక్రయిస్తున్నారు. కోట పట్టణంలోని కొన్ని జనరల్ స్టోర్ యజమానులు ఈ నకిలీ సిగరెట్ల విక్రయాలతో కోట్లు గడిస్తున్నారు. కోట, వాకాడు, చిట్టమూరు, మండలాలలోని చిల్లర దుకాణాలు మొదలుకొని బడ్డీ కొట్టులు, టీ బంకుల దాకా ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల్లా సాగిపోతోంది. రూ.95 విలువ చేసే గోల్ట్‌ఫ్లాక్ ఫిల్టర్ సిగరెట్ ను పోలిన ప్యాకెట్ రూ. 40కే. కోట పట్టణంలో వినియోగదారుడు ఆదమరిస్తే అసలు రేటుకే నకిలీ ప్యాకెట్లు అమ్మేస్తున్నారు. ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా తయారుచేసిన ఈ నకిలీ సిగరెట్లను అమ్మడం చట్టరీత్యా తీవ్రమైన





తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు దృష్టి సారించాలి

నేరం అయినప్పటికీ అమ్మకాలు ఏ మాత్రం తగ్గడం లేదు. పెద్ద పెద్ద కంపెనీల బ్రాండ్లకూ నకిలీవి ఈ చిల్లర దుకాణాలు దొరుకుతున్నాయి అంటే ఈ నకిలీ సిగరెట్ల సామ్రాజ్యం ఏ స్థాయిలో విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు. ఐటీసీ లాంటి ప్రముఖ బ్రాండ్లకూ నకిలీలు దొరకడం గమనార్హం. రూ.95 విలువ చేసే గోల్ట్‌ఫ్లాక్ ఫిల్టర్ సిగరెట్ ను పోలిన ప్యాకెట్ రూ.40కే దొరుకుతుండడంతో నిరుపేద కూలీలు ఇవే తాగి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు.

**నకిలీది కూడా అసలు రేటు అమ్ముతున్న కోటలోని తిరుమల జనరల్ స్టోర్స్**

కోట పట్టణంలోని తిరుమల జనరల్ స్టోర్స్ యజమాని అసలు రేటుకే నకిలీ సిగరెట్లు అమ్మేస్తున్నాడు. శనివారం కోట పట్టణానికి చెందిన ఓ బంకు నిర్వాహకుడు స్థానికంగా ఉన్న తిరుమల జనరల్ స్టోర్స్ దుకాణంలో 20 గోల్డ్ ఫిల్టర్ సిగరెట్ ప్యాకెట్లను రూ.1820లకు కొనుగోలు చేసాడు. ఆలస్యంగా గమనించగా అవి నకిలీవి అని తేలింది. అసలు రేట్లకే నకిలీ సిగరెట్లు అమ్మడంతో చిర్రెత్తడంతో వెళ్లి దుకాణదారునితో వాగ్వాదానికి దిగాడు. తెలియక నకిలీ సిగరెట్లు ఇచ్చానని ఒప్పుకోవడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సంఘటనతో కోటలో నకిలీ సిగరెట్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది.

అసలును తలదన్నేలా నకిలీ సిగరెట్ల మాఫియాను అరికట్టేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇతర జిల్లాలో తయారు చేసిన నకిలీ సిగరెట్ల ప్యాకెట్లను కొందరు కోట మండలంలోని పలు గ్రామాలకు రాత్రుల్లో గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు. కోట మండలం నుండి చుట్టుపక్కల మండలాలకు ఇవి చేరుతున్నాయి. మండలంలో ఈ నకిలీ సిగరెట్ల ప్యాకెట్ల అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ పై నిల్వల పై ఈగల్ టీమ్ మెరుపు దాడులు చేస్తే తీగ లాగితే డొంక కదిలినట్టు ఈ నకిలీ సిగరెట్ మాఫియా గుట్టు వీడడం ఖాయమనేది ప్రజలు, విద్యా వంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల అభిప్రాయం...

# కార్మికులకు పని గంటల పెంపు దారుణం: సిఐటియు

## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ప్రజాభూమి ప్రతినిధి-తిరుపతి కలెక్టరేట్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికులకు పని గంటలు పెంచుతూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానం కార్మికులకు ద్రోహం చేయటమేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపిల సంయుక్త కూటమి ప్రభుత్వం యధాతథంగా అమలు చేస్తూ దారుణంగా ప్రవర్తిస్తున్నారన్నారు. అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఒక్క



కలం పోటుతో రద్దు చేశారని, కనీసమైన చర్చను సైతం అసెంబ్లీలో జరపకుండా ఏకగ్రీవంగా కార్మిక వ్యతిరేక తీర్మానాన్ని మూడు పార్టీల నాయకులు ఆమోదించారని ఆరోపించారన్నారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానం, ప్రతి ఐదు గంటల పనికి గంటసేపు విశ్రాంతి, వారానికి 48 గంటల పనిని 60 గంటలకు మార్చటం, ఓవర్ టైం కింద మూడు నెలలకు 75 గంటల నుంచి 144 గంటలకు పెంచటం వంటి చర్యలు పూర్తిగా యజమానులకు అనుకూలమైనవని కార్మిక వ్యతిరేక చర్యలన్నారు. గతంలో మహిళలను రాత్రి షిఫ్ట్ లకు అనుమతించేవారు కాదని, ప్రస్తుతం ఈ విధానాన్ని రద్దు చేసి రాత్రంతా పని చేయించుకునే విధానాన్ని తీసుకువచ్చారని ఇది పూర్తిగా మహిళల పట్ల బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తున్నదన్నారు. కార్మికులకు వేతనాలు సరిపోవటం లేదని, పెరిగిన ధరలు వస్తున్న జీతాలకు హస్తమశకాంతం తేడా ఉన్నదని వివరించారు. వేతనాల పెంపు గురించి, వారి జీవన పరిస్థితులు, ఆదాయం తదితర అంశాలు పై మాటమాత్రమైన చర్చ అసెంబ్లీలో లేకపోవడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వానికి కష్టజీవులు పట్ల ఉన్న శ్రద్ధ, ఏ పాటిదో దీన్నిబట్టి అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మికవర్గం బూర్జువా పార్టీల పట్ల ఉన్న భ్రమలు విడనాడి పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని, పూర్వీకులు పోరాడి సాధించిన హక్కులను పునరుద్ధరించుకోవాలని పిలుపునిస్తున్నామన్నారు.

# గుడిపాల మండలం అనుప ఎస్టి కాలనీలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

- కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన కలెక్టర్
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- గిరిజన పిల్లలు విద్యావంతులు కావాలి
- గిరిజనులకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- చదువుకున్న నిరుద్యోగ యువతకు పరిశ్రమల ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమిప్రతినిధి - గుడిపాల

విద్య ద్వారా మెరుగైన జీవన విధానం పొందవచ్చని, ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలందరినీ బడికి పంపించి చదివించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గుడిపాల పంచాయతీ పరిధిలోని అనుపు ఎస్టీ కాలనీ నందు జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం, భావితరాల వారికి స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దాం అని తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులతో కలసి ఎస్టి కాలనీలోని గుడి సమీపంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల వారి స్థితిగతులు మార్పు చెందాలంటే వారి పిల్లలను ఖచ్చితంగా బడికి పంపి చదివించాలన్నారు. విద్య ద్వారా ఉపాధి పొంది తమను తాము పోషించుకోగల స్థితి వస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు విద్య, వైద్యం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీ వాసులు తమకు పక్కా ఇల్లు లేవని, ఉన్న గృహాలు వర్షం వస్తే నీరు కారుతుందని తమకు పక్కా గృహాలు కావాలని కోరగా రెండు వారాలలో చర్యలు చేపట్టాలని తహశీల్దార్ ను ఆదేశించారు. శ్మశానానికి వెళ్లాలంటే ప్రైవేట్ వ్యక్తుల భూమి గుండా వెళ్లాల్సి ఉండగా సమస్యగా ఉందని దారి సమస్య తీర్చాలని కోరగా తహశీల్దార్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి దారి సమస్య తీర్చడానికి త్వరలో మండల సరే బృందం కాలనీకి పంపడంజరుగుతుందని తెలిపారు. తమిళనాడు నుండి కొంత మంది వలస రావడం జరిగిందని, వారికి కనీసం ఆధార్ కార్డులు కూడా లేవని తెలుపగా వెంటనే ఆధార్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చదువుకున్న యువతకు అమరరాజా ఫ్యాక్టరీ నందు శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆడ పిల్లలు కంప్యూటరు విద్యకు సంబంధించి నైపుణ్య శిక్షణ పొందాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానన్నారు. వీరికి అవకాశాన్ని బట్టి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కాలనీలో దాదాపు 46 గృహాలు ఉన్నాయని ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరగా, ప్రస్తుతం ఒక సిన్టెక్స్ ట్యాంక్ ఉందని, ఇందుకు అదనంగా రెండు ట్యాంకు లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రం ప్రైవేట్ గదులలో ఉన్నదని, నూతనంగా ప్రభుత్వ అంగన్వాడీ భవనం నిర్మించాలని కోరగా, ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రంలో కేవలం 5 మంది పిల్లలు ఉన్నారని, ఇప్పుడు ఉన్న భవనాన్ని పునరుద్ధరించి ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతనంగా వివాహం అయిన దంపతులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని స్థానికులు కలెక్టర్ ను కోరారు. కాలనీ వాసులు కోరిన అభ్యర్థనలను సావదానంగా విన్న కలెక్టర్ కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించి మరికొన్నింటిని పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో గుడిపాల మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎం పి డి ఓ కుమార్, డ్వామా ఏ పి డి సుబ్రమణ్యం, ఎం ఈ ఓ, పోలీస్, వైద్య, విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చల రమేష్‌రెడ్డికి నివాళులు



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ సత్తారుబైలు గ్రామంలో వుంటున్న వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుడు బచ్చల రమేష్‌రెడ్డి మృతికి వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో పాటు స్థానిక పార్టీ నేతలు సిద్ధారెడ్డి, తిమ్మారెడ్డిలు వున్నారు.

# ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట దళితవాడలో శనివారం మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమము జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఏఎంసి చైర్మన్ ప్రమీల ఆధ్వర్యంలో జరిగింది. సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం జరుగుతుందని వైద్యం పై అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్యక్రమములో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ బాబు, అంబరీష్, కోట బిట్ 1 ఎంపీటీసీ దారా.సురేష్, టీడీపీ కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు...



# అనధికారిక భవన నిర్మాణాలపై చర్యలు చేపట్టండి - కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినగరం

నగరంలో అనధికారిక భవన నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకుని శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరంలో అనధికారిక భవన నిర్మాణాలు, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది తో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనధికారిక భవన నిర్మాణాలను ఆయా వార్డుల్లోని కార్యదర్శులు పరిశీలించి మొదటి దశలోనే నిలుపుదల చేయాలని, అనధికారిక లేఅవుట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సచివాలయ కార్యదర్శులు వార్డుల్లో ఎక్కడైనా అనుమతులు లేని భవన నిర్మాణాలు జరిగితే ఆ కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేని నిర్మాణాలు తొలగించే సమయంలో మీకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నగరంలో పుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఎక్కువవుతున్నాయని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమతులు ఉన్నా ప్రజలకు ఇబ్బందికరంగా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. ఫైల్స్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ పన్నులు త్వరగా వసూలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అందరూ నిబద్ధతతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ ఖాన్, ఏసిపి లు మూర్తి, మధు, సర్వేయర్ కోటేశ్వర రావు, మేనేజర్ హోసీమ్, టిపిఒ వంశీ, సచివాలయ కార్యదర్శులు , తదితరులు ఉన్నారు.

## కృష్ణాపురం పాఠశాల వద్ద హైవే లో గుంతలు పూడ్పించిన ఎస్ఐ సునీల్



ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం

నాగలాపురం మండలం కృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద చెన్నై హైవే పై భారీ గుంతలు ఏర్పడింది. ద్విచక్ర వాహనాలలో వెళ్లే వాహన చోదకులు పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. స్పీడ్ బ్రేకర్ ఉన్నా చెంతకు వచ్చేంతవరకు గుంతలు తెలియడం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుపై వర్షపు నీటి నిల్వతో గుంతలు తెలియని పరిస్థితి ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న నాగలాపురం ఎస్ఐ సునీల్ శనివారం సాయంత్రం జెసిబి సాయంతో గుంతలలో కంకర పరచి రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. ఎస్ఐ సునీల్, పోలీసు సిబ్బంది చేసిన సేవలను పలువురు ప్రసంశించారు.

# శ్రీ మూలస్థానఎల్లమ్మ నవరాత్రి ఉత్సవాలు గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**- దేవీ నవరాత్రి ఉత్సవాలపై ఆలయ అధికారులు, పాలకమండలి చైర్మన్‌తో సమీక్ష సమావేశం**

**-ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి ఎమ్మెల్యే పులవర్తి నాని**





ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి

చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి దేవినవరాత్రి ఉత్సవాల గోడపత్రికను శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆవిష్కరించారు. చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి దేవీ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శనివారం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు మేళతాళాల నడుమ, పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు,ఈవో, పాలకమండలి సభ్యులుఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలుఅందజేశారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలు సంబంధించి పోస్టర్ ను ఆలయ ఈవో, చైర్మన్ కమిటీ సభ్యులతో కలసి ఎమ్మెల్యే పులివర్తి నానిఆవిష్కరించారు. నవరాత్రి ఉత్సవాలకు సంబందించి ఆలయ ఈవో, చైర్మన్, కమిటీ సభ్యులు, భక్తుల నుంచి సూచనలు సలహాలుతీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ ఈఓ, చైర్మన్ కు పలు సూచనలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదం పంపిణీ చేయాలని ఆలయ ఈవో, చైర్మన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే.మమత, నూతనముగా ఎన్నుకోబడిన ఆలయ చైర్మన్మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,మరియు పాలక మండలి సభ్యులు ఎం. గోపాల్ రెడ్డి,ఎం. గోపీనాథ్, ఆర్ .వెంకట ముని ,యు.భారతి,డి. మునిరత్నమ్మ,కే.దుర్గ ,పి.పాపమ్మ , జి. దేవి , ఎం.యోగానందం, బి. వి. స్వప్న ,ఎక్స్ అఫీషియో నెంబర్ పి.పద్మావతి,ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బందిలతో పాటుమండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

ఆదివారం , 21 సెప్టెంబర్, 2025


## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సుభాష్.

### స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలకు హితవు.

ప్రజాభూమి,రామచంద్రపురం.




సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం తమవంతు కృషిచేసి బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శీలంవారి సావరం గ్రామంలో పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులంతా భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు ముందుకు రావాలని కోరారు. నిత్య జీవితాల్లో ప్లాస్టిక్ ఓ భాగం అయిపోయిందని, ప్లాస్టిక్ అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టిసారించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్, ఫ్లెక్సీల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ప్లాస్టిక్ తో సమాజానికి ముప్పు ఉందని, విద్యార్థులు, విద్యావంతులు ఈ విషయమై విస్తృత ప్రచారం చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, కూటమి పార్టీ నాయకులు సలాది నాయుడు , ఉండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, బుంగా రాజు పాల్గొన్నారు.

## అతివలు ఆరోగ్యంతో మెరుగైన సమాజం

### మంత్రి తండ్రి సత్యం, కమిషనర్ రాజు

ప్రజాభూమి, రామచంద్రపురం.




మహిళల ఆరోగ్య భద్రత కోసం, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధించవచ్చని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్ రాజు లు పేర్కొన్నారు. స్వస్త్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శీలంవారి సావరం గ్రామంలో డాక్టర్ సుధీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారన్నారు. ముఖ్యంగా మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే మహిళలు, కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్స అందిస్తారన్నారు. గర్భిణీ స్త్రీలకు, కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు, పిల్లలలో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించి వారికి చికిత్స అందిస్తారన్నారు. మహిళలు కిషోర్ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించు కోవాలని కోరారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం, వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలును మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సలాది నాయుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కడియాల రాఘవన్,చందమామ వాసు, కంచుమర్తి బాబురావు,బుంగారాజు, పాల్గొన్నారు.

## రామచంద్రపురం హైస్కూల్లో మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీలు

### మాదక ద్రవ్యాలు వాడుతున్నారంటూ ఫిర్యాదులు. విద్యార్థులకు క్లాస్- కౌన్సిలింగ్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలో కృత్తివెంటి పేర్రాజు పంతులు హైస్కూల్లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా 9,10 %ష్ట్ర% తరగతి గదిలోనికి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతోనూ ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు పదిమంది విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అయ్యారనే విషయాన్ని తెలుసుకుని అసహనం వ్యక్తం చేసి అనంతరం విద్యార్థులకు క్లాస్ తీసుకుని జీవిత పాఠాలు బోధించారు. చెడు వ్యసనాలకు దగ్గరైన పదిమంది విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. విద్యాసంస్థలకు దూరంగా సిగరెట్లు, గుట్కామత్తు పానీయాల షాపులు ఉండేలా చూడాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి స్కూల్లోనూ ఈ తరహా తనిఖీలు నిర్వహించి యువతను సన్మార్గంలో నడిపేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యవ్వన, కౌమార దశలో విద్యార్థిని విద్యార్థులు చెడు సావాసాలకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. నేటి ఆధునిక సమాజంలో కల్చర్ పేరుతో యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, విద్యార్థులంతా సక్రమంగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. చెడు స్నేహాలకు, చెడు దురలవాట్లకు దూరంగా ఉండి మంచి సమాజానికి, ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తన పై పరిశీలన ఉంచాలని, సమాజం పట్ల బాధ్యత కలిగి వ్యవహరించేలా టీచర్లు కృషి చేయాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆకస్మిక పర్యటనతో ఒకపక్క విద్యార్థులు, మరోపక్క అధ్యాపకులు కొంత సమయం ఏం జరుగుతుందో తెలియక హైరానా పడ్డారు.

## తిరుపతి-రాజమండ్రి మధ్య కొత్త విమాన సర్వీసు

### కేంద్ర పౌర విమానయాన సక మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు..

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని రాజమండ్రి మరియు భారత ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య ప్రయాణ దూరం మరింత సంక్షిప్తమయ్యిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అల్లయన్స్ ఎయిర్ సంస్థ ఈ అక్టోబర్ 1న తొలి విమానంతో ఈ మార్గంలో సేవలను ప్రారంభించనుందని, షెడ్యూల్ ఇప్పటికే విడుదలయిందని వెల్లడించారు. ఏటీఆర్ 72 విమానం ఉదయం 09:25 గంటలకు తిరుపతి నుండి రాజమండ్రి చేరుకుని, తిరుగు ప్రయాణం ఉదయం 10:15 గంటలకు ప్రారంభమవుతుంది. అక్టోబర్ 2 నుండి ప్రతి వారం మంగళవారం, గురువారం, శనివారం ఈ సేవలు కొనసాగుతాయి. కొత్త సమయాల ప్రకారం ఉదయం 9:25కి తిరుపతి నుండి బయల్దేరి, ఉదయం 09:50కి తిరుగు ప్రయాణం మొదలవుతుంది. ఈ కొత్త ఎయిర్ కనెక్టివిటీ ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడంతో పాటు, శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వెళ్లే భక్తులకు సహాయపడనుంది. మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నట్లు, ఈ సర్వీసు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్" ఆలోచనకు అనుగుణంగా ఏర్పాటు చేయబడింది. సేవ ప్రారంభం పట్ల అల్లయన్స్ ఎయిర్ కు రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. తాజా సర్వీసు ప్రారంభం పట్ల రాజమండ్రి, తిరుపతి వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టండి..జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

### టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజల్లో సంతృప్తి ఉండేలా.. ప్రాధాన్యత క్రమంలో నగరంలో అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాధిపతులతో శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత నగరంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై ఆరా తీశారు. మొదటి దశలో చేపట్టిన 15 రహదారుల విస్తరణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ల వారీగా సమీక్షించారు. వర్షాల కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు వీధులలో నీరు నిలిచిపోకుండా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని.. కనుక నీటిని ప్రతీరోజు పరీక్షించాలన్నారు. మురుగు కాలువల్లో ఎక్కడైనా తాగునీటి పైపులైన్లు ఉన్నట్లయితే తక్షణమే మార్చాలన్నారు. అలాగే జంక్షన్ ల అభివృద్ధి పనులను టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఈఈలు మాధవి, మదర్సా అలీ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఏసీపీలు, పాల్గొన్నారు.

## అధిక ధాన్యం సద్వినియోగంతో రాష్ట్ర-జాతీయ ఖర్చు తగ్గించవచ్చు!..

### ఎస్ ఎల్ సి సి సభ్యులు మద్దా వికాష్.

ప్రజాభూమి,కాజులూరు.



ఖరీఫ్ 2025–26 సీజన్‌లో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణపై, అధిక ధాన్యం సమర్థవంతమైన వినియోగం ద్వారా రాష్ట్ర జాతీయ ఖర్చు తగ్గించ వచ్చునని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి సలహా కమిటీ సభ్యులు మద్ద వికాష్ పేర్కొన్నారు. ఎఫ్ సి ఐ బడ్జెట్ ఖర్చులను తగ్గించడానికి కొన్ని ప్రో-అక్టివ్ సూచనలు జిల్లా కలెక్టర్, చైర్మన్, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లైస్ కమిటీ రాహుల్ మీనా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుద్రరాజు సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి నట్లు వికాస్ తెలిపారు. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ 2025–26 నివేదిక ప్రకారం, ఎఫ్ సి ఐ ఆహార సబ్సిడీ బిల్ ?22,000 కోట్లు మించవచ్చని అధిక నిల్వల ఖర్చులు ప్రధాన కారణ ఒక్క జిల్లాలోనే 45,000%–%60,000 టన్నుల అదనపు నిల్వలు సుమారు 100%–%150 కోట్లు అదనపు ఖర్చును పెంచుతున్నాయని అన్నారు .దేశవ్యాప్తంగా ఎఫ్ సి ఐ బడ్జెట్ ?2.2 లక్షల కోట్లు ఉన్న నేపథ్యంలో,అధిక ధాన్యం సమర్థవంతమైన వినియోగం ద్వారా 10%–%15 శాతం ఆదా సాధ్యమని ఈసందర్భంగా వికాష్ సూచించారు. గోడౌన్ సామర్థ్య సమీక్ష ,నాణ్యత నియంత్రణ, నిల్వ నష్టాలు తగ్గించడం,వారానా సమీక్ష, సివిల్ సప్లై ఎఫ్ఐసి ఎస్ఎల్ సి సి మరియు మిల్లర్లు కలసి వారానా సమీక్ష నిర్వహించడం. ప్రతి కిలో ధాన్యం పేదల ఇంటికి సురక్షితంగా, నాణ్యంగా చేరడం అత్యంత ముఖ్యంమని . అధిక ధాన్యం సమర్థవంతమైన వినియోగం ద్వారా జిల్లా మరియు జాతీయ స్థాయిలో సూపర్‌స్టాక్ సమస్యలను తగ్గించవచ్చు అన్నారు .అలాగే ఎఫ్సీఐ బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించడానికి ఇది కీలకమని వికాష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వనుం ఉపేంద్ర, ఎన్. కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబనకు వృత్తి నైపుణ్యా శిక్షణలు దోహదం

### కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజాభూమి ,రామచంద్రపురం.






రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి, ఆర్థిక పరిపుష్టి కల్పించే లక్ష్యంతో రామచంద్రపురం జూనియర్ కళాశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎస్ఈటిఐ సౌజన్యంతో మహిళలకు 35 రోజులపాటు ఇవ్వనున్న వస్త్ర చిత్రకళా ఉద్యమి శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో ఇంటికో మహిళను పారిశ్రామికవేత్తలుగా చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ తదితర వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చామన్నారు. అపార అనుభవం ఉన్న శిక్షకులను తీసుకొచ్చి కోర్సు అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులు స్థనికంగానే అమ్ముకునే వెసులుబాటు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మహిళలు తయారుచేసిన బ్యాగులు రానున్న పుష్కరాల్లో అమ్మకాలు జరిగేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఆర్.ఎస్.ఇ.టి.ఐ డైరెక్టర్ తాడి శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న పథకాలు, అందిస్తున్న రుణాలు విపులంగా వివరించారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ క్రింద మహిళలు శిక్షణ పొంది తమ జీవన ఉపాధిని మెరుగుపరుచుకోవాలన్నారు. మహిళలను ప్రోత్సహించేందుకు ముద్ర రుణాలు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. శిక్షణకు వచ్చిన మహిళలకు మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా యూనిఫామ్, టూల్ కిట్లు అందజేశారు. నియోజకవర్గంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై అవగాహన

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు – మండలంలోని మూలస్థానం అగ్రహారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రీయ పోషణ్ మాస్ కార్యక్రమంలో సర్పంచ్ లంకా వరప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఎస్ కె హసీనా మాట్లాడుతూ, ఈ పథక ప్రధాన ధ్యేయం మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత, తల్లి శిశు సంరక్షణ, మంచి పోషకాహారం, పరిశుభ్రత జీవన శైలి పై ప్రత్యేక అవగాహన, మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు వివరించారు. అలాగే అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి గ్రామంలో పండ్లు, పూల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిక్కాల వీరమాత, గ్రేడ్ 5 కార్యదర్శి హేమంత్ కుమార్, అంగన్వాడీలు కుమారి, నాగమణి, ధనలక్ష్మి, కమల, జానకి భాను,అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో వినాయక హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

### బంగారు పతకం కైవసం.



ప్రజాభూమి,కాజులూరు.

కరాటే పోటీల్లో మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో గల వినాయక హైస్కూల్ విద్యార్థులు తమ సత్తాచాటి ప్రతిభను కనబరిచారు. దీంతో బంగారు పతకం సైతం కైవసం చేసుకున్నారు. 29వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్2025 హైదరాబాదులో శుక్రవారం జరిగింది. ఈ కరాటే పోటీలలో కాజులూరుకు చెందిన వినాయక హైస్కూల్ విద్యార్థులు టీం కటాస్ నందు గోల్డ్ మెడల్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను పోటీలకు తీర్చిదిద్ది ప్రతిభను కనబరచిడానికి కృషి చేసిన కరాటే వ్యాయామ ఉపాధ్యాయులు సోమశేఖర్ ని పాఠశాల ప్రిన్సిపాల్ తిరగాటి కిషోర్ ఈసంధర్భంగా అభినందించారు .అలాగే పాఠశాల సెక్రటరీ టి .శివరామ్య , హైస్కూల్ సిబ్బంది , పలువురు గ్రామంలో ప్రముఖులు తదితరులు విజేతలైన విద్యార్థులను ఈసంధర్భంగా అభినందించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి ఒక్కరు కృషి చేయాలి

### కాజులూరు ఎంపిడివో రాంబాబు

ప్రజాభూమి,కాజులూరు.



ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం కాజులూరు మండలం జగన్నాదగిరి గ్రామంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దామని స్థానికులుచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులంతా భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. నిత్య జీవితాల్లో ప్లాస్టిక్ ఓ భాగం అయిపోయిందని, ప్లాస్టిక్ అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టిసారించాలని కోరారు. ప్లాస్టిక్ తో సమాజానికి ముప్పు ఉందని, విద్యార్థులు, విద్యావంతులు ఈ విషయమై విస్తృత ప్రచారం చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రయత్నం చేయాలని కోరారు. ప్రభుత్వం నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఈకార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పలుచోట్ల మొక్కలను ఎంపిడివో రాంబాబు దగ్గరుండి నాటించారు ా ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , బిజెపి ఎంపిటిసి సభ్యురాలు కొప్పన లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## పిల్లల రక్షణపై కీలక చట్టం - పోక్సో చట్టం

### పోక్సో చట్టం పై సత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం మండలంలో శ్రీ సత్యసాయి విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పోక్సో చట్టం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తపేట సీనియర్ న్యాయవాది కాకర రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహనా కల్పిస్తూ చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వం 2012లో అమలు చేసిన పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ల లోపు ఉన్న బాలురు, బాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు జరిగినా కఠినంగా శిక్షించడానికి ఈ చట్టం సహాయపడుతుందని చెప్పారు. సమాజంలో పిల్లల భద్రతే ముఖ్యమని గుర్తుచేసిన అయన, అశ్లీల మాటలు, అసభ్యకర స్పర్శ, ఫోన్ లేదా ఇంటర్నెట్ ద్వారా వేధింపులు, శారీరక దాడి వంటి అన్ని చర్యలు ఈ చట్టం కింద నేరంగా పరిగణిస్తారని తెలిపారు. బాధితులు లేదా సాక్షులు 100 నంబర్ లేదా 1098 చైల్డ్‌లైన్ ద్వారా తక్షణమే ఫిర్యాదు చేయవచ్చని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులతో భయపడకుండా జరిగిన విషయాన్ని పంచుకోవాలని, ఏ నేరం జరిగినా పిల్లల పేరును ఎక్కడా వెల్లడించరాదని చట్టం హామీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అల్లు భాస్కరరావు, డి. బాలప్రతాప్, కృష్ణ, సత్యసాయి విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram, Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677